ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 17, డిసెంబర్ 2024 16 పేజీలు





16వ పేజీలో...

## వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలకువాలకు రండి

-రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు భద్రాద్రి దేవస్థానం ఈవో ఆహ్వానం

మంత్రి కొండా సురేఖ, ఎండోమెంట్ ఉన్నతాధికారుల చేతులమీదుగా వాల్‌పోస్టర్ విడుదల





# ఆంధ్రా టూ తెలంగాణ..

## గేట్ వే ఖమ్మం

### తెలంగాణలోకి ఆంధ్రా వరి ధాన్యం
### అక్రమ దారుల జేబుల్లోకి సన్నధాన్యం 'బోనస్'

### అధికారుల కనుసన్నల్లోనే అక్రమ దందా

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం క్వింటా సన్న వరి ధాన్యానికి రూ.500బోనస్ రైతులకు చెల్లిస్తుంది. దీంతో తెలంగాణ రైతాంగం తాము పండించిన ధాన్యాన్ని పెద్ద ఎత్తున అందుకొని లబ్దిపొం దుతున్నారు. విజయవంతమైన ఈ పథకాన్ని సొమ్ము చేసుకు నేందుకు కొందరు అవినీతి అధికారులు, రాజకీయనేతలు, మిల్లుల యజమానులు కుమ్మకై కోట్లు కొల్లగొడుతున్నారు. అందులో భాగంగానే పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ నుంచి గుంటూరు, కృష్ణాజిల్లాలలో పండిన ధాన్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలుకు చేసుకొని తెలంగాణ పూర్వ ఖమ్మం, నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు దొంగచాటున ధాన్యాన్ని తరలిస్తూ కోట్లు దండుకుంటున్నారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్‌తో సుదీర్ఘ అంతరాష్ట్ర సరిహద్దు కల్గిన ఖమ్మం జిల్లాలోని పలు గ్రామాల నుంచి దొంక దారులను ఎంచుకొని కొన్ని ప్రాంతాల్లోను, చెక్ పోస్టుల ద్వారా రాజమార్గాన మరికొందరు ధాన్యాన్ని తరలిస్తున్నారు.

ఖమ్మం జిల్లాలో ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు పొడవున ఇరువైపులా చెక్‌పోస్టులు ఉన్నప్పటికి అక్రమంగా ధాన్యాన్ని తరలిస్తున్నప్పటికి అదుపుచేసే నాధుడే కరువయ్యారు. తెలంగాణలో ఆంధ్రాతో సరిహద్దున ఉన్న గ్రామాలు రాష్ట్రంలో మరెక్కడ లేవు. గతంలో ఆంధ్ర ప్రదేశ్‌లో మద్యం ధరలు అధికంగా ఉన్నప్పుడు కూడా తెలంగాణ నుంచి ఆంధ్రాకు మద్యం బాటిళ్ల ను తరలించి కోట్లాది రూపా యలు సొమ్ము చేసుకున్న ముఠానే ఇందులో కూడా ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రా తెలంగాణ సరిహద్దుల్లో బేతుపల్లి గంగారం, గురుబట్ల గూడెం క్రాస్‌రోడ్, కెజిమల్లెల, దారెడు బంజర, తుమ్మురు వెంకటాపురం, రాయకంపాడు, ముత్తగూడెం, చింతగూడెం అలాగే ఎర్రుపాలెం క్రాస్‌రోడ్, రాజుపాలెం, రామన్నపాలెం, ఖమ్మంపాడు,

2 లో..



2 లో..

# గ్రూప్ 2 పరీక్షలు.. ప్రశాంతం

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### రెండు రోజులపాటు సజావుగా పరీక్షల నిర్వహణ
### పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం, డిసెంబర్16, ప్రభాతవార్త: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16 నాడు 2 రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మొత్తం 85 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పచ్చనిచెట్లతో ఆరోగ్యం

- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

16 లో..





## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, డిసెంబర్ 16, ప్రభాత వార్త : ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను

2 లో..

# ఆంధ్రా టు తెలంగాణ గేట్‌వే ఖమ్మం

(మొదటి పేజీ తరువాయి..)

మాటురుక్రాస్‌రోడ్, రాయపట్నం, వత్స వాయిరోడ్‌లను కలిపి ఆంధ్రా సరిహద్దు ఉన్న ఖమ్మం జిల్లాలో ఈ 20 చెక్‌పోస్టులు ఉన్నాయి. ఈ చెక్‌పోస్టులలో వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ, పోలీస్, సివిల్ సప్లయికి సంబంధించిన అధికారులు నిఘా వేసి ఉండాలి. ఆయా చెక్‌పోస్టులలో సిసి కెమెరాలు సైతం అందుబాటులో ఉన్నాయి. కానీ చెక్‌పోస్టుల్లో ఉండే కొందరు అధికారులు అక్రమంగా ధాన్యం తరలించే దళారులతో కుమ్మక్కై మాముళ్లకు కక్కుర్తిపడి ఈ సన్నరకం ధాన్యాన్ని తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు,రైస్ మిల్లులకు విక్రయించి రైతులకు అందవల్సిన బోనస్‌ను తమ జేబుల్లోకి మళ్లీస్తున్నారు. క్వింటా వరిధాన్యానికి రూ.2360 మద్దతు ధరకు తోడు రాష్ట్ర ప్రభుత్వం రూ.500బోనస్ ప్రకటించింది. దీంతో ఆంధ్రాలోఉండే దళారులు తెలంగాణలో ఉండే కొందరు బ్రోకర్లు, అధికారులు కుమ్మకై ధాన్యాన్ని తరలిస్తున్నారు.

**చెక్‌పోస్టులు ఉన్న నిఘా లేనట్లే - అడ్డదారులు రాజమార్గాలు**

ప్రధానంగా రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత అంతరాష్ట్ర సరిహద్దుల్లో తెలంగాణ ప్రభుత్వం 20చెక్‌పోస్టులను ఏర్పాటు చేసింది. ఆంధ్రాప్రాంతం నుంచి తెలంగాణలోకి ప్రవేశించేందుకు చెక్‌పోస్టులతోపాటు రెండు రాష్ట్రాల సరిహద్దు గ్రామాలు కలిసి ఉండటంతో ఆయా గ్రామాలు ఉండే అంతర్గత రహదారుల ద్వారా ఖమ్మం జిల్లాలోకి ధాన్యం తరలిస్తున్నారు. ఖమ్మం నుంచి రాజమార్గాన నల్గొండ, వరంగల్, కరీంనగర్‌కు ధాన్యం తరలిపోతున్నాయి. ఈ దళారులు తెలివిగా కరింనగర్ చెక్‌పోస్టు వద్ద మార్కెట్‌ఫీజు చెల్లిస్తుండటం ఎక్కడక్కడ మాముళ్లు అప్పుజెప్పడంతో సన్నరకంధాన్యం అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది.

ఆంధ్రా నుంచి ఖమ్మం జిల్లాలోకి ధాన్యం సరఫరా కాగానే కొందరు ఖమ్మం జిల్లాలోని రైస్‌మిల్లులోకి మరికొంత ధాన్యాన్ని పూర్వ నల్గొండ, వరంగల్ జిల్లాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన రైతులు ఆదివారం అక్రమంగా ఆంధ్రా నుంచి తరలిస్తున్న 31లారీల ధాన్యాన్ని రైతులే పట్టుకోవడం గమనార్హం. అంతే కాక అర్ధరాత్రిపూట సరిహద్దు గ్రామాల నుంచి అలాగే చెక్‌పోస్టుల నుంచి లారీలోడ్లు నిర్విరామంగా రవాణా అవుతున్నట్లు ఖమ్మం జిల్లాకు చెందిన వల్లబి గ్రామస్తులు తెలిపారు. ధాన్యం వరికోతలు ప్రారంభమైనప్పటి నుంచి ఆంధ్రా నుంచి వరి ధాన్యం టన్నుల కొద్ది లారీల్లో సరఫరా అవుతోంది. ప్రభుత్వం ఇస్తున్న బోనస్ వల్ల ఒక్కో లారీకి రెండు లక్షల రూపాయల వరకు అక్రమంగా దళారుల జేబుల్లోకి వెళుతుంది. తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యాన్ని ఖమ్మం జిల్లాలో 326 కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తోంది.వాటిలో 158సహకార సంఘాలు, 138 ఐకేపి కేంద్రాలు, ఇతర సంస్థల నుంచి 27 కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తోంది. జిల్లాలో 2.50లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. పండిన ధాన్యాన్ని జిల్లా రైతుల కన్నా ఆంధ్రా నుంచి వస్తున్న రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనిండిపోవడంతో ఖమ్మంతో పాటు తెలంగాణ జిల్లాలోని ఉమ్మడి వరంగల్, నల్గొండ కరీంగనగర్ జిల్లాల రైతులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెక్‌పోస్టులను పతిష్టపరిచి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకొని అడ్డదారుల ద్వారా ఆంద్రా నుంచి వస్తున్న ధాన్యం లారీలను ఎక్కడెక్కడ అడ్డుకోవాలని తద్వారానే తెలంగాణ ప్రభుత్వం వరి రైతులకు అందిస్తున్న బోనస్ సక్రమంగా చేరుతుందని వివిధ రకాల రైతు సంఘాలు కోరుతున్నాయి.

**అక్రమ ధాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం - డిఎస్‌వో చందన్ కుమార్ (ఖమ్మం జిల్లా పౌరసరఫరాల అధికారి)**

ఆంద్రా ప్రాంతం నుంచి తెలంగాణలోని ఖమ్మం జిల్లాకు అక్రమంగా ధాన్యం సరఫరా కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. నిఘాను పటిష్ట పర్చి తెలంగాణ రైతులకు మేలు కలిగేలా చర్యలు తీసుకుంటాం. అంతేకాక సంబంధిత ప్రభుత్వ శాఖలను సమన్వయపర్చి సరిహద్దుపొడవున నిఘాను ఏర్పాటు చేసి మరింత కట్టుదిట్టంచేస్తాం.

# గోవిందాద్రి గుట్టపై అర్చకుల వర్గపోరు

**అర్చకుల పై స్థానిక కార్పొరేటర్ దాడిని ఖండించిన అర్చక బృందం**

**ఆలయ తాళాలు పగల కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**వంశపారంపర్య అర్చకులకే ఆలయంలో స్థానం కల్పించాలి**

**విలేకరుల సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి**

**ఆలయ అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి**

*డిసెంబర్ 16, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్ :*

వరంగల్ జిల్లాలో ప్రాచీన ప్రసిద్ధిగాంచిన శ్రీ గోవిందరాజస్వామి ఆలయ అర్చకుల వర్గపోరు తారా స్థాయికి చేరింది. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో దేవాలయం తో పాటు రథం వద్ద ఉన్న ఉత్సవమూర్తుల ఆలయం తలుపులను అర్చకుల్లోని ఓ వర్గం వారు బద్దలు కొట్టారు. ఈ ఘటన స్థానికంగా ఇప్పుడు చర్చినియాశంమైంది. గత కొన్ని రోజులుగా శ్రీ గోవిందరాజస్వామి ఆలయం అర్చకుల వివాదాలు రాజకీయాలతో ముడిపడుతూ అనేక మలుపులు తిరుగుతుంది. స్థానిక కార్పోరేటర్ తో కలిసి ఓ అర్చక వర్గం వారు మరో అర్చక బృందం పై దాడి చేయడం వంటి అంశాలపై ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తూ ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గత కొన్ని నెలలుగా అనారోగ్య కారణంగా స్వామివారి సేవకు దూరంగా ఉన్నప్పటికీ ఇటీవల ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా మరల నా విధులు నేను నిర్వహించేందుకు దేవదాయశాఖ ఈవో తోపాటు అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రం అందించాను. ఈ నేపథ్యంలో ఆలయంలోని శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవ మూర్తులు సహచర అర్చకులైన వరియోగుల మురళీకృష్ణ , అరుణ్ స్వామి తోపాటు వరయోగుల ప్రసాద్, వరయోగుల లక్ష్మణ స్వామి తో కలిసి శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఆలయంలో అభిషేకాన్ని నిర్వహిస్తున్నాం. దీనిని సహించలేని మరో వర్గానికి చెందిన జగన్నాథం, కిరణ్ స్వామి, జగన్నాథం రాము వీరు గుట్ట పై ఉన్న ఆలయ ముఖద్వారం తలుపుల తాళాలను పగులగొట్టి ఆలయాన్ని వారి ఆధీనంలోకి తీసుకొనే ప్రయత్నం చేయగా అర్చకుడు శ్రీనివాస స్వామి వరయోగుల శ్రీనివాస స్వామి వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు, అలాగే వరంగల్ ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు వారిని వెంటబెట్టుకుని గుట్టపైకి వెళ్లగా ఆలయములో జగన్నాథం రాము పూజలు నిర్వహిస్తున్నారు. పోలీసులు తాళాలు పగలగొట్టిన అంశంపై ఆరా తీస్తే జగన్నాథం రాము సోదరుడు అయిన జగన్నాథం కిరణ్ స్వామి ఇద్దరం ఈ తాళాలు పగలగొట్టామని ఒప్పుకోవడం జరిగిందన్నారు. తదుపరి విచారణ చేస్తున్న క్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, అతని అనుచరుడు



చెమ్మాల సాగర్ గుట్ట పైకి వచ్చి విచారణ చేయుచున్న పోలీసువారికి మీతో కార్పొరేటర్ మాట్లాడుతాడని ఫోన్ ఇవ్వగా మేం ఈ అంశం పై స్థానిక కార్పొరేటర్ కు ఏమి సంబంధమని అడిగిన వెంటనే మా పై దుర్భాషలాడటం జరిగిందని తెలిపారు. గతంలో కూడా స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, సోదరుడు, గోవిందరాజస్వామి దేవాలయం దగ్గర కాలభైరవుని పూజలకు పూజారైన వరయోగుల మురళీకృష్ణ వరయోగుల ప్రసాద్ లపై అమానుషంగా దాడి చేయడం జరిగిందని వీరిపై గతంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఇటీవల దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ కు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, అతడి సోదరుడు ఆలయ అర్చకుల మధ్యలో విభేదాలు సృష్టిస్తున్నారని అకారణంగా మా పై దాడులు చేయిస్తున్నారని తక్షణమే స్థానిక కార్పొరేటర్ పై చర్య తీసుకోవాలని మంత్రికి లిఖితపూర్వకంగా లేఖ ఇవ్వడం జరిగింది. వివాదాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా పోలీసులు విచారణ చేసి గుట్ట కింద గల ఆలయంలోని ఉత్సవమూర్తులను ఆలయం తాళాలు కూడా పగలగొట్టిన కార్పొరేటర్ అనుచరులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సమావేశంలో ఆలయ అర్చక బృందం పోలీసు వారిని కోరారు. అంతేకాకుండా ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లే విధంగా స్థానిక కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ గోవిందరాజస్వామి గుట్టను ఓ సెటిల్ మెంట్ అడ్డాగా మార్చి ఎదురు చెప్పిన అర్చకుల పై దుర్భాషలాడుతూ భౌతిక దాడులకు పాల్పడుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో నేను అధికార పార్టీ కార్పొరేటర్ ను నన్ను ఎవరు ఏమి చేయలేరని అహంకారంతో మాట్లాడుతున్నాడని ఇట్టి అంశాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించి మాకు న్యాయం చేయాలని శ్రీ వరియోగుల శ్రీనివాస స్వామి అర్చక బృందం విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

పరీక్షా కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్థానిక ఎస్ఆర్ బిజిఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ లను పబ్లిక్ సర్వీస్ కమీషన్ తయారు చేసిందని, పరీక్షలకు అభ్యర్థి రాకపోయినా సంబంధిత అభ్యర్థి బెంచ్ పై ఓఎంఆర్ షీట్ పెట్టారో లేదో కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఖమ్మం మదీన మసీదు అధ్యక్షుడు ఎం.డి. హకీం ముస్తఫా నగర్ ఏరియాలోని మైనారిటీలకు ఖబరస్తాన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చింతలపాటి చెన్నారావ్ మన ఊరు మన బడి పథకం క్రింద తల్లాడ మండలం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 45 లక్షల విలువ గల పనులు చేశానని, అందులో 10 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, త్వరగా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యా శాఖ అధికారికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన కృష్ణవేణి వల్లభి గ్రామం నందు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీ అయినందున ఎస్టి కులస్తురాలైన తనకు అవకాశం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తల్లాడ గ్రామానికి చెందిన ఈలప్రోలు అంజలి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు-2 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మాంటిసోరి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళశాలలో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో 17పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపిఎస్పీ నిబంధనల మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్‌ఫోన్ అనుమతి లేని కారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని కలెక్టర్ పాటించారు. తన సెల్‌ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్ల పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరిండెంట్లకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులను బయటకి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 4సబ్జెక్టుల్లో గ్రూపె-2పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం, అలాగే రెండవ రోజు ఉదయం, సాయంత్రం పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మాంటిసోరి పాఠశాలలో 15రూములు ఏర్పాటు చేశామని, 360మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 190మంది హాజరయ్యారని, 170మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. బాలాజీ ఇంటిగ్రేటేడ్ టీచంగ్ స్కూల్‌లో 12రూములు ఏర్పాటు చేయగా 288మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 144మంది హాజరయ్యారని, 144మంది గైర్హాజరయ్యారని అలాగే భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో 12రూములు ఏర్పాటు చేయగా 288మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 116మంది హాజరయ్యారని, 172మంది గైర్వాజరు అయినల్లు తెలిపారు.

# పోలీసుల ఎదుట లొంగిపోయిన సభ్యులకు రివార్డు నగదు అందజేత

### - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:**
నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తూ ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ఏడుగురు సభ్యులకు సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో చెక్కు రూపంలో రివార్డు నగదులను అందజేశారు. రివార్డు నగదు పొందిన సభ్యులు పోడియం మంగు అలియాస్ దేవేందర్, మడకం అడిమె అలియాస్ అనూష, కోరం సోమయ్య అలియాస్ సోమ, సొడ్డి పొజ్జి అలియాస్ చిలుక, మడివి సోమిడి అలియాస్ రమ్య, మడకం ఇడుమయ్య అలియాస్ మహేష్, వ్యక్తి లక్ష్మయ్య అలియాస్ కల్లుకు వీటిని అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ 2023 -2024 సంవత్సరాల కాలంలో లొంగిపోయిన 26 మంది సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను వారి పునరావాసం కోసం అందజేయడం జరిగిందని తెలియజేసారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా తమ పార్టీలోకి చేర్చుకుంటూ వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు. లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు మరియు సభ్యులు ఆయుధాలను వీడి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కుల తరుపున పోరాడాలని కోరారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునేవారు తమ బంధుమిత్రుల ద్వారా గానీ, స్థానిక పోలీస్ అధికారుల ద్వారా గానీ లేదా స్వయంగా జిల్లా ఎస్పీ గారి ఎదుట గాని లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, దుమ్ముగూడెం సిఐ అశోక్ మరియు చర్ల సీఐ రాజువర్మ లు పాల్గొన్నారు.

# క్రీడలు జీవితంలో భాగం కావాలి..

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

#### - సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు ప్రారంభం

**కొత్తగూడెం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు.. సోమవారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మెడల్స్ సాధించడం కంటే ఆటలను ఆడుతూ ఆస్వాదించడంలో ఎంతో ఆనందం దాగి ఉంటుందని అన్నారు.



సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు రాణించి, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ ద్వారా బహుమతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం




ప్రత్యేక దృష్టి సారించామని ఇందుకోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు యువతను ప్రోత్సహించేందుకు



చర్యలు చేపడుతున్న అని చెప్పారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడంతో పాటు ఆటలాడడం ద్వారా మనస్సుకు ఆరోగ్యకరమైన ప్రశాంతత



కలుగుతుందని తెలిపారు. సీఎం కప్ లో పాల్గొనే క్రీడాకారులకు మంచి సలహాలు సూచనలు ఇస్తూ ప్రోత్సహించాలని సంబంధిత కోచ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరేష్, జిల్లా



ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు కమలారాణి, రమేష్, శ్రీధర్, ఉదయ్, కాశీ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**
కామేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ సారథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గుర్రం జ్యోతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.విజయ, మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి కోరారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమంలో



మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొని ప్రజల నుండి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగులు నాయక్, హెల్త్ సూపర్వైజర్ నరేందర్ నాయక్, తహశీల్దార్ కార్యాలయం రికార్డ్ అసిస్టెంట్ కన్నమాల శ్రీనివాస్, సెర్ప్ సిబ్బంది వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి..



**కూసుమంచి, డిసెంబర్ 16 (ప్రభాతవార్త) :**
ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరారు. సోమవారం కూసుమంచి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని యూడీసీకి అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా నాయకుడు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా రామ్మూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయలేదని, వెంటనే ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ అయిన రైతులకు బ్యాంకర్లు హోల్డ్‌లో పెడుతున్నారని, రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేష్, నరసింహ, మండల నాయకులు శ్రీకాంత్, వీరబాబు, రామ్మూర్తి, మంగిలాల్, యాదగిరి, అరుణ, మాజీ తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకఉండా రుణమాఫి చేయాల్సిందే రైతులకు భరోసా కల్పించాల్సిందే




**వైరా, డిసెంబర్16,ప్రభాతవార్త:**
షరతులు లేకుండా రైతులందరికి రుణమాఫి చేయాలని రైతులకు భరోసా కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి పిలుపు మేరకు వైరా మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం నాడు వైరా తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దొండపాటి రమేష్, రావి శివరామకృష్ణ, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులందరికి ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే రుణమాఫి చేయాలని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు రుణమాఫి అవుతుందని ఆశతో ఉన్నారని, ప్రభుత్వ విధానాలతో వారికి నిరాశ మిగులుతుందన్నారు. పాస్ పుస్తకాలు లేనివారు చనిపోయిన వారు సాంకేతిక ఇబ్బందులు సాకుతో రుణమాఫి కాక ఇబ్బందులు గురవుతున్నారని, వెంటనే వారికి రుణ విముక్తి కల్పించాలన్నారు. ప్రభుత్వం అందరికి రుణమాఫి జరిగిందని ప్రకటనలు చేయడం దారుణమని అన్నానరు. రైతు భరోసా ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరికి బోనస్ అందరికి అందించాలని కోరారు. స్వామినాథన్ సిఫారుననల అమలు చేసి రైతన్నని ఆదుకోవాలని, లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంగా దశలవారి పోరాటాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు. సాదా బైనాము ద్వారా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని పంటల భీమా పథకాన్ని ఏర్పాటు చేసి అమలుచేయాలని, రైతులకు రూ.10లక్షల వరకు ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన రైతులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, సబ్సిడీపై వ్యవసాయ ట్రాక్టర్లు రైతులకు మంజూరు చేయాలని ఎకరానికి పంట పెట్టుబడికి పావలా వడ్డీ మీద రూ.5లక్షల వరకు రుణమాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దెబ్బల కృష్ణ, మండల అధ్యక్షుడు కొండా రామకృష్ణ, కార్యదర్శి బండారుపల్లి ముత్తయ్య, రైతు సంఘం మండల నాయకులు మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, మోట కొండ, చావ కుమార్, బండారు వెంకటేశ్వర్లు, తుత్పత్తి వెంకటేశ్వర్లు, బండారుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# సి ఆర్ టీ నోటిఫికేషన్ లో ఆదివాసీ అభ్యర్థులుతో భర్తీ చేయాలి.

## ఐటీడిఏ ఎదుట తుడుందెబ్బ నిరసన.

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*

సిఆర్ టీ నోటిఫికేషన్ లో జనరల్ అభ్యర్థులుతో భర్తీ చేయవద్దంటూ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సోమవారం రోజున తుడుందెబ్బ,వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మా ఉద్యోగాలు మాకే కావాలంటూ, జిఓ 57 ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఉన్న అన్ని ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను అర్హత కలిగిన స్థానిక ఆదివాసీ అభ్యర్థులుతో భర్తీ చేయాలని ఐటీడిఏ ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పులశే బాలకృష్ణ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో ఇందిరమ్మ ఇంటి పథకం ఆదివాసీ నిరుపేదలకు మాత్రమే కేటాయించలని అన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలి అన్నారు.అక్రమ వలసలు వెంటనే ఆపాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగాలు ఆదివాసీల హక్కు. ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల.రవి.ఐటీడీఏ విద్య శాఖలో ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలి అన్నారు.షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగాలు ఆదివాసీల హక్కు.ఐటీడీఏ లో 29 శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు ఆదివాసీలకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినన్స్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. డిసెంబర్ 23 న ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కి ఆదివాసీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలి. పోరాటం ద్వారానే మన హక్కులు సాధన జరుగుతాయి.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు పోడెం బాబు, పాపారావు, నాగేశ్వర్రావు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, విద్యార్థి సంఘం నాయకులు ఆలం నగేష్, ఏ టీ ఫ్. నాయకులు సంతోష్, మహిళా సంఘం నాయకులు సులోచన, శమంతకమణి, అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజల పాల్గొన్నారు.



# గోవిందాద్రి గుట్టపై అర్చకుల వర్గపోరు

**అర్చకుల పై స్థానిక కార్పొరేటర్ దాడిని ఖండించిన అర్చక బృందం**

**ఆలయ తాళాలు పగల కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**వంశపారంపర్య అర్చకులకే ఆలయంలో స్థానం కల్పించాలి**

**విలేకరుల సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి**

**ఆలయ అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి**

*డిసెంబర్ 16, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్ :*

వరంగల్ జిల్లాలో ప్రాచీన ప్రసిద్ధిగాంచిన శ్రీ గోవిందరాజస్వామి ఆలయ అర్చకుల వర్గపోరు తారా స్థాయికి చేరింది. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో దేవాలయం తో పాటు రథం వద్ద ఉన్న ఉత్సవమూర్తుల ఆలయం తలుపులను అర్చకుల్లోని ఓ వర్గం వారు బద్దలు కొట్టారు. ఈ ఘటన స్థానికంగా ఇప్పుడు చర్చినియాశంమైంది. గత కొన్ని రోజులుగా శ్రీ గోవిందరాజస్వామి ఆలయం అర్చకుల వివాదాలు రాజకీయాలతో ముడిపడుతూ అనేక మలుపులు తిరుగుతుంది. స్థానిక కార్పోరేటర్ తో కలిసి ఓ అర్చక వర్గం వారు మరో అర్చక బృందం పై దాడి చేయడం వంటి అంశాలపై ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తూ ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గత కొన్ని నెలలుగా అనారోగ్య కారణంగా స్వామివారి సేవకు దూరంగా ఉన్నప్పటికీ ఇటీవల ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా మరల నా విధులు నేను నిర్వహించేందుకు దేవదాయశాఖ ఈవో తోపాటు అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రం అందించాను. ఈ నేపథ్యంలో ఆలయంలోని శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవ మూర్తులు సహచర అర్చకులైన వరియోగుల మురళీకృష్ణ , అరుణ్ స్వామి తోపాటు వరయోగుల ప్రసాద్, వరయోగుల లక్ష్మణ స్వామి తో కలిసి శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఆలయంలో అభిషేకాన్ని నిర్వహిస్తున్నాం. దీనిని సహించలేని మరో వర్గానికి చెందిన జగన్నాథం, కిరణ్ స్వామి, జగన్నాథం రాము వీరు గుట్ట పై ఉన్న ఆలయ ముఖద్వారం తలుపుల తాళాలను పగులగొట్టి ఆలయాన్ని వారి ఆధీనంలోకి తీసుకొనే ప్రయత్నం చేయగా అర్చకుడు శ్రీనివాస స్వామి వరయోగుల శ్రీనివాస స్వామి వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు, అలాగే వరంగల్ ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు వారిని వెంటబెట్టుకుని గుట్టపైకి వెళ్లగా ఆలయములో జగన్నాథం రాము పూజలు నిర్వహిస్తున్నారు. పోలీసులు తాళాలు పగలగొట్టిన అంశంపై ఆరా తీస్తే జగన్నాథం రాము సోదరుడు అయిన జగన్నాథం కిరణ్ స్వామి ఇద్దరం ఈ తాళాలు పగలగొట్టామని ఒప్పుకోవడం జరిగిందన్నారు. తదుపరి విచారణ చేస్తున్న క్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, అతని అనుచరుడు చెమ్మాల సాగర్ గుట్ట పైకి వచ్చి విచారణ చేయుచున్న పోలీసువారికి మీతో కార్పొరేటర్ మాట్లాడుతాడని ఫోన్ ఇవ్వగా మేం ఈ అంశం పై స్థానిక కార్పొరేటర్ కు ఏమి సంబంధమని అడిగిన వెంటనే మా పై దుర్భాషలాడటం జరిగిందని తెలిపారు. గతంలో కూడా స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, సోదరుడు, గోవిందరాజస్వామి దేవాలయం దగ్గర కాలభైరవుని పూజలకు పూజారైన వరయోగుల మురళీకృష్ణ వరయోగుల ప్రసాద్ లపై అమానుషంగా దాడి చేయడం జరిగిందని వీరిపై గతంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఇటీవల దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ కు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, అతడి సోదరుడు ఆలయ అర్చకుల మధ్యలో విభేదాలు సృష్టిస్తున్నారని అకారణంగా మా పై దాడులు చేయిస్తున్నారని తక్షణమే స్థానిక కార్పొరేటర్ పై చర్య తీసుకోవాలని మంత్రికి లిఖితపూర్వకంగా లేఖ ఇవ్వడం జరిగింది. వివాదాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా పోలీసులు విచారణ చేసి గుట్ట కింద గల ఆలయంలోని ఉత్సవమూర్తులను ఆలయం తాళాలు కూడా పగలగొట్టిన కార్పొరేటర్ అనుచరులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సమావేశంలో ఆలయ అర్చక బృందం పోలీసు వారిని కోరారు. అంతేకాకుండా ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లే విధంగా స్థానిక కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ గోవిందరాజస్వామి గుట్టను ఓ సెటిల్ మెంట్ అడ్డాగా మార్చి ఎదురు చెప్పిన అర్చకుల పై దుర్భాషలాడుతూ భౌతిక దాడులకు పాల్పడుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో నేను అధికార పార్టీ కార్పొరేటర్ ను నన్ను ఎవరు ఏమి చేయలేరని అహంకారంతో మాట్లాడుతున్నాడని ఇట్టి అంశాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించి మాకు న్యాయం చేయాలని శ్రీ వరియోగుల శ్రీనివాస స్వామి అర్చక బృందం విజ్ఞప్తి చేశారు.






# అయ్యప్ప సుమాంజలి ఐదవ ఎడిషన్ పుస్తక ఆవిష్కరణ

**పాల్గొన్న గురుస్వాములు, ట్రాఫిక్ సిఐ రామక్రిష్ణ**

**జిల్లా అధ్యక్షులు గందె నవీన్ కుమార్**

*డిసెంబర్ 16, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్ :*

అయ్యప్ప సుమాంజలి పిన్న వారి వీధి వరంగల్ జిల్లా అధ్యక్షులు గందె నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవసా




నంలో అయ్యప్ప సుమాంజలి ఐదవ ఎడిషన్ పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్, వరంగల్ ట్రాఫిక్ సీఐ రామక్రిష్ణ తోపాటు ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు, ఈవో రత్నాకర్ రెడ్డి, సముద్రాల సుదర్శన్చార్యులు గుమ్మడవెల్లి ఆశిత్ శర్మ పోల మహేష్ గురు స్వామి, బొమ్మల గుడి చైర్మన్ కోమ్మిని రాజేందర్ గురు స్వామి అయ్యప్ప సుమాంజలి ఐదవ ఎడిషన్ చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీరాముల సురేష్ దాసరి కృష్ణ పుప్పాల శ్రీనివాస్ నూకరాజు అశోక్ శర్మ అవూరుపల్లి శ్రీకాంత్ దయ్యాల కృష్ణ చిట్యాల మధు యాద మురళీ రచర్ల జగన్ గని కిరణ్ అఖిల్ అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# గ్రూపు-2 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మాంటిసోరి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళశాలలో జరుగుతున్న పరీక్షా కేంద్రాలను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మీక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో 17పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపిఎస్సీ నిబంధనల మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్‌ఫోన్ అనుమతి లేని కారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని కలెక్టర్ పాటించారు. తన సెల్‌ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్ల పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరిండెంట్లకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులను బయటకి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 4సబ్జెక్టుల్లో గ్రూపె-2పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం, అలాగే రెండవ రోజు ఉదయం, సాయంత్రం పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మాంటిసోరి పాఠశాలలో 15రూములు ఏర్పాటు చేశామని, 360మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 190మంది హాజరయ్యారని, 170మంది గైర్హజరు అయినట్లు తెలిపారు. బాలాజీ ఇంటిగ్రేటేడ్ టీచంగ్ స్కూల్‌లో 12రూములు ఏర్పాటు చేయగా 288మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 144మంది హాజరయ్యారని, 144మంది గైర్హజరయ్యారని అలాగే భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో 12రూములు ఏర్పాటు చేయగా 288మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 116మంది హాజరయ్యారని, 172మంది గైర్హాజరు అయినల్లు తెలిపారు. కార్యక్రమంలో టిజిపిఎస్సీ పర్యవేక్షకులు, చీఫ్ సూపరిండెంట్లు, రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముువ్వా విజయబాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు



*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*
రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది పలు సమస్యలపై చర్చించడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన విజయ్ బాబు అన్న, కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా కారుకొండ క్లస్టర్ ఇంచార్జి యాసరపు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్, సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు షఫీ,బాలబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం...

**- క్రీడా స్ఫూర్తితో సాగాలి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*
కొత్తగూడెంలో సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల ప్రారంభోత్సవంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్‌లతో పాటు పాల్గొన్న కొత్వాక్రీడల్లో గెలుపు ఓటములు సహజం. క్రీడా స్ఫూర్తితో సాగాలని, తిరిగి విజయం కోసం ప్రయత్నించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సి.ఎం. కప్ 2024 జిల్లా స్థాయి క్రీడలు నేటి నుండి 20 తేది వరకు కొనసాగనున్నాయి. కొత్తగూడెం ప్రగతి మైదాన లో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ మానవ జీవితంలో క్రీడలు ఎంతో అవసరమనీ, శరీర దృఢత్వానికి మానసికోల్లాసానికి ఎంతగానో ఉపకరిస్తాయని కొత్వాల అన్నారు.క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్న కలెక్టర్, ఎస్. పి కొత్వాలక్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్, ఎస్. పి. రోహిత్ రాజ్ ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, వారు అభినందనీయులని కొత్వాల కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం. పరంధామరెడ్డి, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి. యుగంధర్ రెడ్డి, కె. మహిధర్, వై. వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, జిల్లా కు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

*జూలూరుపాడు, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*
మండలం లో కిడ్నీ వ్యాధి నా పడి అధిక సంఖ్యలో డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని , జిల్లా కేంద్రంలో కొత్తగూడెం వెళితే బెడ్లు ఖాళీగా లేవని , ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లిన అదే పరిస్థితి నెలకొందని డయాలసిస్ బాధితులు ఇబ్బందులు పడుతున్న ఎవరు స్పందించడం లేదని సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, విమర్శించారు,, జూలూరుపాడ్ మండలం నుంచి డయాలసిస్ పేషెంట్లు మండల వ్యాప్తంగా అధికంగా ఉన్నారని, సరైన సమయంలో



డయాలసిస్ అందక అనంతరం గ్రామంలో ఇద్దరు చనిపోవడం జరిగిందని, ఆ గ్రామంలో కిడ్నీ వ్యాధిని పడిన బాధితులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారిని పట్టించుకునే పరిస్థితి లేకపోయిందని , జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డయాలసిస్ కేంద్రం కోసం స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ కృషి చేయాలని, ఈ మండలం నుంచి డయాలసిస్ పేషెంట్లను సకాలంలో వైద్యం అందించాలని కోరారు .

## చదువుకు సహాయం చేద్దాం...

*- జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్,*



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*
దానాలన్నింటిలో కెల్లా విద్యాదానం మిన్న అని జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్, రామవరం శాఖా అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్త గూడెం లోని స్థానిక కూలీ లైన్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల సందర్భంగా వారికి జమాతే ఇస్లామి హింద్ తరుపున నెల రోజులకు సరిపడా అల్పాహారం అందచేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువే సమాజం అభివృద్ధికి మూలం అని, అలాంటి చదువుకు పేదరికం అడ్డు కారాదని సమయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని ఊరికి , పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను. కోరారు. మనసు ఉన్న మహారాజులు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అవసరాలు తీర్చడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు రబ్బానీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు రామారావు, హరిబాబు ,లాలు స్పందన తదితరులు పాల్గొన్నారు

## కిడ్నీ వ్యాధితో అల్లాడుతున్న అనంతారం

**- గ్రామస్తులు వరుస మరణాలతో స్పందించిన వైద్య బృందం**

**- ఇంటింటికి తిరిగి రక్త నమూనాల సేకరణ**



*జూలూరుపాడు, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*
మండల పరిధిలోని అనంతరం గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధితో ప్రజల అల్లాడుతున్నారు 500 జనాభా కలిగిన గ్రామంలో సుమారు 60 మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు వయసుతో సంబంధం లేకుండా వ్యాధి బారిన పడిన పలువురు ఇటీవల మృత్యువాత పడ్డారు వరుస మరణాలతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు విషయం తెలుసుకున్న ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లా కలెక్టర్ జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు సోమవారం గ్రామంలో పర్యటించారు వ్యాధి తో బాధపడుతున్న వారిని కలుసుకొని పరామర్శించి వివరాలను సేకరించారు వ్యాధికి గల కారణాలపై పరిశీలన చేస్తున్నారు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సరైన వైద్య సేవలు అందక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఖమ్మం కొత్తగూడెం విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లి అనేక వ్యయ ప్రయాసలు గురికావాల్సి వస్తుందని గ్రామస్తులు వైద్యాధికారి ముందు ఆవేదన వ్యక్తం చేశారు మెరుగైన వైద్య సేవలు అందించి వ్యాధి బారిన పడకుండా కాపాడాలని గ్రామస్తులు వేడుకున్నారు ఈ విషయంపై వైద్యాధికారి వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ,గ్రామంలో సుమారు 60 మంది కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని వీరిలో ఆరుగురికి ప్రస్తుతం డయాలసిస్ అవసరం ఉందన్నారు మంచినీటి వల్ల కిడ్నీల సమస్య రావడం లేదని, ఇటీవల గ్రామంలో సరఫరా అవుతున్న తాగునీటిని బోరు నీటిని పరీక్షలకు పంపించడం జరిగిందన్నారు అవగాహన లేక యాంటీబయటిక్, పెయిన్ కిల్లర్స్ మోతాదుకు మించి వాడుతున్నట్లు తెలుస్తుందన్నారు,వీరికి ఆహారం తీసుకునే విషయాల్లో కూడా సరైన అవగాహన లేదని, వీరి జీవన విధానం ఆహారపు అలవాట్లలో మార్పుపై అవగాహన కల్పించాల్సి ఉందన్నారు కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటేశ్వర్లు ఎంపీ ఓ తులసి సిహెచ్ ఓ రామకృష్ణ రత్న కుమార్ కృష్ణ అశోక్ తదితరులు పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్2 పరీక్షలు ...





*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*
ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడా ఎలాంటి అవాంతరనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా 38 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 13,466 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 12,572 మంది హాజరయ్యారు. ఇక రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 12343 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల సెంట్ మేరీస్ హై స్కూల్లో పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## 7వ రోజు సమ్మె...- సిఐటియు సంపూర్ణ మద్దతు



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*
సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెరవేదిక సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బ్రహ్మాచారి ఏ.జె. రమేష్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాజకీయ నాయకులు అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట ఒడ్డుకు చేర్చేంతవరకు ఓడ మల్లన్న వద్దు చేరిన తర్వాత బోడ మల్లన్న అన్నట్టు వ్యవహరించడం ఏమాత్రం భావ్యం కాదని, ఇక్కడ ఈరోజు వీళ్ళు కూర్చున్నారు అంటే ఒక్కరోజే కాదు గత సంవత్సర కాలంగా మీరు ఇచ్చిన హామిని గుర్తు చేస్తూ అనేక నిరసన కార్యక్రమాలు చేస్తూ దశల వారీగా దీక్షలు ధర్నాలు చేసే ఈరోజు సమ్మె చేసే స్థితికి వచ్చారని వీరి ప్రధాన డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. సంవత్సరం సంవత్సరం వీరికి రెన్యూవల్ చేయడం ఏంటి ఎంత మంది మంత్రులను మీరు ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేస్తున్నారు అని ప్రశ్నించారు. అందుకే ముఖ్యమంత్రి గారు మీరిచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ అనవసర పథకాల పై పెట్టె ఖర్చుల్లో వీరికి ఇచ్చేది ఎంతో కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు దొడ్డ రవికుమార్, భూక్యా రమేష్, పద్మ పాల్గొన్నారు.

## పాఠశాలకు ఎల్ఈడి టీవీ వితరణ

*జూలూరుపాడు, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*
మండల పరిధిలోని కరివారగూడెం పాఠశాలకు గ్రామానికి చెందిన వడ్డే మణిందర్ తన తండ్రి వడ్డే వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం సోమవారం గ్రామస్తుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు పాఠశాల విద్యార్థు లు తీశారు ద్వారా వచ్చే పాటలను చూస్తూ సులభంగా అర్థం చేసుకుంటారని అభిప్రాయంతో తాను టీవీని అందజేశానని పేర్కొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు మణిందర్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో వాసు నరేందర్ వడ్డే నరసింహారావు వడ్డే వెంకటనారాయణ వడ్డే అచ్చయ్య బాబు దారావతు లక్ష్మీనారాయణ జానకి రాముడు బోడో బాబు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

అన్ని ఏరియాలో సర్వేలు నిర్వహించి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మున్సిపల్ మేనేజర్ కి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వినతిపత్రం సమర్పించారు. పాల్వంచ పట్టణంలో అన్ని ఏరియాలలో సర్వేలు నిర్వహించి అప్లై చేసుకున్న ప్రతి ఒక్క ఫాం ని సంక్షిప్తంగా పరిశీలించి,సర్వే చేసి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాల్వంచ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ ఎల్.వి.సత్య నారాయణ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో సర్వేలు నిర్వహించి ఇప్పుడు రాజకీయ పార్టీల నాయకులు అండదండలతో ఇందిరమ్మ



ఇండ్ల ఎంపిక జరుగుతుందని వారి కమిటీలు వేసుకొని ప్రజలను అధికారుల దగ్గరికి రాకుండా రాజకీయ నాయకుల వైపు తిప్పుకుంటున్నారని ఇది సరైనది కాదని వారన్నారు.మున్సిపల్ అధికారులు పట్టణంలోని అన్ని వార్డులలో సర్వేలు నిర్వహించి వచ్చినటువంటి సర్వే ఆధారంగా అర్హులైన వారిని ఎంపిక చేసుకోవాలని ఇండ్లు,ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం మరియు ఇంటి నిర్మాణం చేపట్టాలని వారు కోరారు.ఏలాంటి అవకతవకలు జరగకుండా రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ శాఖ నాయకులు మంకేన వెంకటేశ్వర్లు నరసింహారావు, వై శ్రీను, సిహెచ్ వెంకటేశ్వర్లు, రాజేష్, బివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీలు

పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన సీఎం కప్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌లు ప్రారంభించారు. అథ్లెటిక్స్ విభాగములలో గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయికి ఎంపిక చేయబడిన క్రీడాకారులను, నిన్న జరిగిన సీఎం కప్ ఎంపికలో భాగంగా మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇండోర్ క్రీడలకు సంబంధించి ఎవరైతే రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి వారు రిజిస్ట్రేషన్ చేసుకున్న



క్రీడాకారులకు సంబంధించిన కోచ్ లు




మొబైల్ నెంబర్లకు మెసేజ్ లు చేరుకున్నాయని, నేటి నుండి జరుగుతున్న క్రీడల్లో ఎంపిక అయిన ప్రతి ఒక్క క్రీడాకారులు పాల్గొని జిల్లాకు మంచి గుర్తింపు అందించాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ప్రభుత్వం తరఫున జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి పరంధామ రెడ్డి కూడా క్రీడాకారులకు కావలసిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు క్రమశిక్షణతో పాటుగా అన్ని రంగాల్లో రాణించగలమని మనోధైర్యం ఎక్కువగా ఉంటుందని క్రీడల్లో గెలుపోవటములు సహజమని గుర్తుంచుకొని జిల్లా స్థాయి పోటీలలో జిల్లాకు మంచి పేరు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు , డీవైఎస్వో పరంధామరెడ్డి ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ్వర్లు, బిఎన్ రమేష్, సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్, చైర్మన్, మహీధర్,కాశీహుస్సేన్,నాగేంద్రప్రసాద్,రమేష్,శ్రీధర్,అసోసియేషన్ సభ్యులు,స్కూల్ గేమ్స్ సెక్రటరీ నరేష్,పిల్లలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు తీసుకున్న

# ఎండోమెంట్ ఈఓ కె.సులోచన

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు 2024 సంవత్సరమునకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండలం మరియు పట్టణంలో గల శ్రీపాండురంగ భజన మందిర్ నందు గ్రేడ్1 కార్య నిర్వహణాధికారి గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి కె. సులోచన గారు ఎంపికై డిసెంబర్ 15వ తేదీన న్యూఢిల్లీలో ఆంధ్ర అడిటోరియం లో జరిగిన... బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) 17వ నేషనల్ కాన్ఫరెన్స్ లో తీలీతి నేషనల్ చైర్మన్ మరియు తీదీతి జాతీయ అధ్యక్షులు శ్రీ నల్లా రాధాకృష్ణ గారు జాతీయ




ప్రధాన కార్యదర్శి ద్ప్రు. గీ. సుబ్రహ్మనియన్ గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ఈఓ సులోచన మాట్లాడుతూ... అవార్డు అం దుకు న్నందుకు చాలా ప్రోత్సాహకం గా ఉందని ఆనందంగా చెపుతూ.... బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ గారికి ధన్యవాదములు తెలలిపినారు. ఈ కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ కె ఇంద్రసేనారెడ్డి కారల్ బాగ్ ఎమ్మెల్యే విశ్వేశ్వర రవి కాన్సిరాం సోదరి కర్ణాటక అధ్యక్షురాలు వెంకమ్మ తెలంగాణ అధ్యక్షుడు విష్ణు సెలక్షన్ కమిటీ అధ్యక్షులు ఐలయ్య పాల్గొన్నారు




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## క్రీడల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



పాల్వంచ టౌన్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణానికి చెందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు శనివారం రోజున ఖమ్మం పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో శ్రీచైతన్య విద్యాసంస్థల జోనల్ గేమ్స్‌లో పాల్గొని ఖోఖో బాలికల జూనియిర్ విభాగంలో ద్వితీయ బహుమతి, క్యారమ్స్ బాలుర జూనియర్ విభాగంలో డబుల్స్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా గెలుపిఒందిన క్రీడాకారులను విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం జయప్రకాష్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ రమ్య, డీన్ మధు, సీ ఇంచార్జి నాగబాబు, పీఈటీలు కోటేశ్వర్‌రావు, పూర్ణిమ పాల్గొన్నారు.

## కార్మిక రత్న అవార్డును అందుకున్న రాసూరి శంకర్



రుద్రంపూర్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:

దేశ రాజధాని న్యూఢిల్లీలో అత్యంత ప్రతిష్టాత్మక "కార్మిక రత్న" జాతీయ అవార్డు అందుకున్న సింగరేణి కార్మిక నేత రాసూరి శంకర్ శంకర్ కి పలువురి శుభాకాంక్షలు కొత్తగూడేనికి చెందిన సింగరేణి కార్మిక నేత ఆల్ ఇండియా ఎస్ సి ,ఎస్ టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ సింగరేణి బ్రాంచ్ అధ్యక్షులు రాసూరి శంకర్ కు బహుజన సాహిత్య అకాడమీ (బి ఎస్ ఏ) వారు అత్యంత ప్రతిష్టాత్మక "కార్మిక రత్న"జాతీయ అవార్డును దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ భవన్ లో దివంగత నేత బహుజన సమాజ్ పార్టీ జాతీయ నాయకులు కాన్షీ రామ్ సోదరీమణి బీబీ స్వరణ్ కౌర్ జీ, ఢిల్లీ శాసనసభ్యులు వికేష్ రవిజీ, మున్వీర్ సింగ్ పర్చాల చేతుల మీదుగా అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేయటంతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. సింగరేణి కార్మిక నేత రాసూరి శంకర్ కార్మిక వర్గానికి చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి అత్యంత ప్రతిష్టాత్మక "కార్మిక రత్న" జాతీయ అవార్డును ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ఓబి వర్కర్లకు శంకర్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.అవార్డు గ్రహీత రాసూర్ శంకర్ కి మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ఓబి వర్కర్లకు మరింత చేరువయ్యే విధంగా తన సేవలను మరింత విస్తృతపరిచే విధంగా వారి హక్కుల సాధనకై తన టీం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. అవార్డును తన అమ్మానాన్నలకు అంకితం ఇస్తున్నట్లుగా శంకర్ తెలిపారు. తన సేవలను గుర్తించి జాతీయ అవార్డుతో తనను సత్కరించిన బహుజన సాహిత్య అకాడమీ సంస్థకు జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గారికి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నల్లా జ్యోతి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకోవాలి

బోనకల్: ప్రభాతవార్త,,

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నిలుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ( ఏఐకేఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు తో కలిసి ఆయన మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి దశలవారీగా కొంతమందికి రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశారని అన్నారు. జిల్లాలో ఇంకా అనేక మందికి రూ.2 లక్షల లోపు రుణాలు ఉన్నా మాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఎదురు చూసిన రైతులు నిరాశ చెందుతున్నారని, వివిధ కారణాల చేత అనేక మందికి రుణమాఫీ అందలేదని వాపోయారు. రూ.2లక్షలు పైన ఉన్న వారికి రుణమాఫీ పై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టత లేదని, జిల్లాలో ఇంకా సుమారు లక్షమందికి పైగా రుణమాఫీ కావలసి ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్




ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తాము కూడా కారణమని ఇదే సమయంలో రైతుల సమస్యలను పరిష్కరించడానికి పోరాడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసా పెట్టుబడి సహాయం క్రింద ఇచ్చే ఎకరానికి ఒక పంటకు రూ.7500/లు ఖరీఫ్ పూర్తయి, రబీ ప్రారంభయినా ఇప్పటివరకు రైతుభరోసా ప్రభుత్వం అందించలేదని అన్నారు. తక్షణమే 15వేల రూపాయల రైతు భరోసాను మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణం ఎటువంటి షరుతులు లేకుండా అందరికీ రూ.2 లక్షల పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. ప్రస్తుతం మొక్కజొన్నకు నీరు కావలసిన సమయంలో వారబంధి పెడుతున్నారని నాగార్జునసాగర్ లో ప్రుష్కలంగా నీరున్నందున్ వారబంధిని తొలగించి నిండాటకోంగా నీటినందించాలన్నారు. కొంతమంది బ్యాంకు మేనేజర్లు రైతులకు ఫోన్లు చేసి రెన్యువల్ చేయించుకోవాలని ఇబ్బంది పెడుతున్నట్లు వారి ఈ సందర్భంగా వెల్లడించారు. చనిపోయిన రైతుల కుటుంబ సభ్యుల వద్ద నుండి లోను రికవరీ చేయాలని కొంతమంది బ్యాంకు మేనేజర్లు ఫోన్లు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చినట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యల పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రజావాణిలోని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల సమితి సభ్యులు గుడిదే కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చావా నాగయ్య, గుంపుల జయరాజు , కొంగర భాస్కరరావు, రైతులు గొల్లపల్లి కృష్ణారావు, నాగులు మీరా, షేక్ సోంద్ తదితరులు పాల్గొన్నారు..

# రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

## రైతు భరోసా 15000 చెల్లించాలి..

. చింతకాని డిసెంబర్ 16 ప్రభాత వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలైన 2లక్షల రుణమాఫీ, రైతు భరోసా తక్షణమే అమలుచేయాలని తెలంగాణ రాష్ట్రరైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం చింతకాని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డియాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీకి సంబంధించి ఎటువంటి షరతులు లేకుండా చేయాలని ప్రభుత్వం చెబుతున్న నూరుశాతం రుణమాఫీ జరగలేదన్నారు. లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం ఆశలు పెట్టుకున్నారన్నారు. దానిని అమలు చేయాల్సిన భాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. చనిపోయినవారికి, పట్టాదారు పాసుపుస్తకంలేని వారికి సాంకేతిక




ఇబ్బందులు ఉన్నవారికి రుణమాఫీ అమలు కాలేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసా పెట్టుబడి క్రింద ఇచ్చే సహాయం ఖరీఫ్ పూర్తయి రబీ ప్రారంభమైనా నేటికి రైతుభరోసా అందించలేదన్నారు. ప్రభుత్వం తక్షణం ఎటువంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ అమలు చేసి రెండు సీజన్లకు సంభంధించి రైతుభరోసా ఎకరానికి రూ.15000/ అందిచాలన్నారు. వరికి బోనస్ అందరికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ తెచ్చిన నల్లచట్టాలను తక్షణమే రద్దుచేయాలని స్వామినాధన్ కమీషన్ సిఫార్సులు అమలుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ అక్బర్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వేపూరి రవీంద్రబాబు కోశాధికారి కూచిపూడి రవి, సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, ఏఐకెఎస్ మండలాధ్యక్షుడు మార్గం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు, నాయకులు తాళ్లూరి యాదగిరి, పదిమల వెంకట నరసయ్య గోగుల ఆది , బాలాజీ రావు, నక్కనబోయిన కృష్ణ, పెరిక ప్రభాకర్, రాయల గోవిందరావు జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపును ప్రారంభించిన అధికారులు

ఎర్రుపాలెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇసుక ర్యాంపులను మండల తహసీల్దార్ ఉషశారదా, మైనింగ్ ఆర్ఐ నాగరాజు సోమవారం ప్రారంభించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఇసుక ర్యాంపుల నుంచి డ్వాక్రా సంఘాల ద్వారా తోలుకునేందుకు అనుమతులు ఇచ్చారు. ఈ మేరకు ఇసుక ర్యాంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్ల అవసరాల కోసం కూపన్లు తీసుకొని ఇసుక రవాణా చేసుకోవాలని



సూచించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు, జియాలిస్టు సంతోష్, ప్రమోద్, నర్సింహారావు, సీసీ శాంతకుమారి, కాంగ్రెస్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, నాయకులు శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ గూడేటి బాబూరావు, రాజీవ్‌గాంధీ, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి..

## . కౌలు రైతులకు 15 వేలు రైతు భరోసా ఇవ్వాలి



చింతకాని డిసెంబర్ 16 ప్రభాత వార్త..

తేతే లంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలవబెట్టుకొని రెండు లక్షల రుణమాఫీ హామీని తక్షణమే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మండల పరిధిలోని స్థానిక తహసిల్దర్ కార్యాలయం ముందు సిపిఎం తెలంగాణ రైతు సంఘం చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టి తాసిల్దార్ కి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను షరతులు లేకుండా అమలు చేయాలని నూటికి నూరు శాతం అమలు చేసి తీరాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు పేరుకు మాత్రం పథకం అమలు అయిందని చెప్తున్నారు ఎక్కడా కూడా పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ అందలేదని ఆయన తెలిపారు కౌల రైతులకు రైతుబంధు భరోసా కింద 15 వేలు వేస్తామని నేటి వరకు అమలు చేయకపోవడం రైతుల ఖాతాలో జమ కాకపోవడం దురదృష్టకరమన్నారు రాష్ట్రంలో ఉన్న రైతులకు సగం మందికి మాత్రమే రుణమాఫీ పూర్తిస్థాయి లభించలేదని మిగతా సగం మందికి అందకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి రుణమాఫీ రాని రైతులందరును రెండు లక్షల లోపు రైతులందరికీ రుణమాఫీ వెంటనే చేయాలని ఆయన కోరారు పెట్టుబడి సాయం కింద ఎకరానికి 15000 ఇస్తామని చెప్పారు దానిని కూడా తక్షణమే అమలు చేసి రైతులకు పెట్టుబడి సాయం కింద అందించాలన్నారు రైతులను మోసం చేసే ప్రభుత్వాలు ముందుకు కొనసాగే పరిస్థితి లేదన్నారు రైతులను మోసం చేసే ఏ ప్రభుత్వం అయినా ముందుకు కొనసాగే పరిస్థితి లేదన్నారు ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు సిఐటియు మండల కార్యదర్శి గడ్డం రమణ పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ కాటాబత్తిని వీరబాబు మండల కమిటీ సభ్యులు ఆలస్యం రవి తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా కోటేశ్వరరావు

ఎర్రుపాలెం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

సత్తుపల్లిలో ఈనెల 14,15వతేదీల్లో టీఎస్‌యూటీఎఫ్ ఆరో మహాసభలను నిర్వహించారు. జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా ఎర్రుపాలెం మండలం మామునూరు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న అనుమోలు కోటేశ్వరరావు ఎన్నుకున్నారు. కోటేశ్వరరావు దాదాపు 20సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘంలో వివిధ హోదాల్లో నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు. ఆసేవలకు గుర్తుగా జిల్లా కమిటీ ఆయనను జిల్లా కార్యదర్శిగా ఈ మహాసభల ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మహాసభల్లో విద్యారంగానికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. నూతన పింఛన్ విధానాన్ని అలాగే నూతన విద్యాహక్కు చట్టాన్ని రద్దు చేయాలని, గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింపజేయాలని సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు రత్నమ్మ, కోశాధికారి సైదారావు, మండల కార్యదర్శి జీవన్‌బాబు, మారాబత్తుల నాగేశ్వరరావు, మురళీ, ఖాజామోహిద్దీన్, పుల్లారావు, సుధాకర్ పాల్గొన్నారు.




## లచ్చిగూడెం కేంద్రంగా పీహెచ్‌సీ నిర్మించాలి

### -టిడిపి మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని భద్రాచలం ఏజెన్సీ దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేలా లచ్చిగూడెం గ్రామంలో పీహెచ్‌సీను నిర్మించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలైన మారాయిగూడెం, చెరుపల్లి, కొమ్మనాపల్లి, అడవిరామారం, పత్తిపాక, ఎర్రబోరు, లచ్చిగూడెం తదితర గ్రామాలను కలుపుతూ లచ్చిగూడెం కేంద్రంగా పీహెచ్‌సీను నిర్మిస్తే ఆ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ప్రభుత్వం నూతనంగా పీహెచ్‌సీలను నిర్మించాలనే తలంపుతో ఉన్నందున దుమ్ముగూడెం మండలంలోని లచ్చిగూడెం వద్ద ప్రభుత్వం పీహెచ్‌సీను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న గ్రామాల ప్రజలు ప్రభుత్వ వైద్యసేవల కోసం సుమారు 20 కిలోమీటర్ల వరకు వెళ్ళాల్సి వస్తుందని, అత్యవసర సమయంలో ప్రాణాలను సైతం కోల్పోతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కెల్లా వేణుగోపాల్, సోందె వీరస్వామి, కల్లూరి ప్రసాద్, లక్ష్మయ్య, అపకా శ్రీరాములు, రేసు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన సుబ్బరావు నేత్రాలు దానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త కటుకూరి సుబ్బారావు (72) అనారోగ్యంతో మృతిచెందారు. కాగా ... అతని కుటుంబసభ్యులు మరొకరికి చూపును ఇవ్వాలనే ఇవ్వాలనే ఉద్దేశ్యంతో నిర్ణయించుకుని మృతుడు సుబ్బారావు రెండు నేత్రాలను దానం చేశారు. హైద్రాబాద్‌కు చెందిన అగర్వర్ ఐ బ్యాంక్ సంస్థ ప్రతినిధులకు ఈ నేత్రాలను దానం చేశారు. నాలుగు రోజుల్లోపు ఈ నేత్రాలను అవసరమైన వ్యక్తులకు దానం చేస్తామని అగర్వాల్ ప్రతినిధులు తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలు తమ కుటుంబసభ్యులు మృతిచెందితే అనంతరం మృతిచెందిన వ్యక్తుల నేత్రాలను దానం చేయాలనుకుంటే 7288084777 నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. తమ కుటుంబసభ్యుడు మృతిచెందితే నేత్రాలను దానం చేయాలని నిర్ణయం తీసుకోవడం, నేత్రాలను దానం చేయడం హర్షించదగ్గ విషయమని పలువురు అన్నారు.

## ఛలో అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

విద్యారంగ సమస్యల పరిష్కారానికై తలపెట్టిన ఛల్లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విద్యార్ధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి మునిగేలా శివప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రివంబర్, మెస్, కాస్మోటిక్ చార్జీల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీజీ డిగ్రీ సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంపూర్ణ భవనాల నిర్మాణాలు, గురుకులాలు సంక్షేమ వసతి గృహాలకు సొంత భావన నిర్మాణాలు పూర్తి చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, జిల్లాలోని నూతన జేఎన్టీయూ సబ్ క్యాంపులో మౌలిక వసతులు కల్పించాలని, సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న కార్పోరేట్ ప్రవేట్ విద్యా సంస్థలను పై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఆదివాసులకు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వండి

చర్ల, ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా ఉన్న 22 ఆదివాసీ గ్రామాల గిరిజనులకు షెడ్యూల్ తెగల కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే మంజూరు చేయాలని లేకపోతే దశల వారి పోరాటాలకు వెనకాడబోమని సి పి ఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పి. శ్రీనివాస్ కు 22 గ్రామాల ఆదివాసులతో కలిసి మెమొరండం అందించి ఆయన మాట్లాడారు. ఆదివాసి గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసీలకు ఓటు హక్కు కల్పించి తమ ఓట్లను సద్వినియోగపరుచుకునే రాజకీయ నాయకులకు, విద్యా వైద్యం తాగు సాగునీరు అందించే అధికారులు ఆదివాసీల బతుకు భవిష్యత్తు కొరకు తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకోవట్లేదని ఆయన విమర్శించారు. అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసి ఉన్నత విద్య వరకు చదువుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సదువుల కోసం వెళ్లేందుకు అవసరమైన షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో అటు ప్రభుత్వం ఇటు



ప్రభుత్వ అధికారులు, పాలకులు ఇష్టానికి ప్రవర్తించడం వలన ఆ ఆదివాసీల భవితవ్యం అగమ్యగోచరంగా ఉందని ఇప్పటికే ఉన్నత చదువులు చదివి ఉద్యోగరీత్యా స్థిరపడాల్సిన సమయంలో షెడ్యూల్ తెగ కుల దృవీకరణ పత్రాలు లేకపోవడం వలన ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మారుతున్నారని మచ్చ మండిపడ్డారు. 50 సంవత్సరాలకు పైగా పడి జీవనం సాగిస్తున్న ఈ గిరిజనులను వలసవాదులని ఎక్కడి నుంచో వచ్చారని వీరి వలన రాష్ట్రానికి ముప్పు పొంచి ఉందని గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలకు షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా నిలుపుదల చేసిందని అవివేకంగా ప్రవర్తించిన కేసీఆర్ ప్రభుత్వానికి ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారని ముందు ముందు అదే కోణంలో ఆలోచిస్తే ఏ ప్రభుత్వానికైనా ఈ ఆదివాసీలు బుద్ధి చెప్పక తప్పదని ఆయన జోస్యం చెప్పారు. ఇకనైనా కలెక్టర్ స్థాయి అధికారులు ఆదివాసీలపై దృష్టి సారించి షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే మంజూరి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని లేకపోతే 22 గ్రామాల ప్రజలను సమీకరించి ఆందోళన చేయడం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపుకంటి సమ్మక్క, దొడ్డి హరినాగ వర్మ, పామారు బాలాజీ, ఆదివాసీ యువత మడకం చందు, ఉంగయ్య, జోగయ్య, గంగయ్య, రవ్వ సురేందర్ ,కారం రాజు, మడకం సోను, పద్దం జోగయ్య, తెల్లం దాడయ్య, మడకం లక్ష్మయ్య , పోడియం బన్నీ, కట్టం లక్ష్మయ్య ,మడవి సత్యం రావు పోడియం బాబురావు, దేవయ్య, కుంజం మంగయ్య, తోపాటు పెద్ద ఎత్తున ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి అంటూ తహసిల్దార్‌కు వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి మా స్థలాలు ఇచ్చామని, ప్రత్యామ్నాయంగా ఇల్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి మరిచారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని నిర్వాసితులు భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాసరావుకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీయం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ. నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణంలో ఐటిడిఏ వెనుక రాజీవ్ నగర్ కాలనీలోని మనుబోతుల చెరువు నందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం సందర్భంగా అక్కడ నివాసం ఉంటున్న 14 కుటుంబాలకు చెందిన ఇండ్లను తొలగించి నిర్మాణం చేపట్టారని, తొలగించిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని ఆనాడు బాధ్యతల్లో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఇండ్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తయ్యాక మొదటగా మీకే ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు ప్రభుత్వ అధికారులు ఇండ్లు మొత్తం తొలగించి ఆ స్థానంలో డబుల్ బెడ్ రూమ్ఇండ్లు నిర్మించారని, కానీ నిర్వాసితులను ఇండ్లు కేటాయించలేదని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా అద్దె ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రధమంగా వారికే ఇండ్లు కేటాయిస్తామని చెప్పిన అధికారులు ఆ హామీని విస్మరించడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వాస్తవ అవాస్తవాలను విచారించి బాధితులుగా ఉన్న నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు అలవాల రాజా, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి నిర్వాసితులు బంటు రామకృష్ణ, వెట్టి చిలకమ్మా, కళావతి, సావిత్రి, హిమాంబి, గంగమ్మ, నాగమణి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిష్పక్షిపాతంగా జరగాలి

### -బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన వినతిపత్రం సమర్పణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేసి అనంతరం ఆర్డిఓ దామోదర్ రావుకు వినతి పత్రం సమర్పించారు..ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో 20 వార్డులలో అనేకమంది పేదలు నివసిస్తున్నారని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క నిరుపేదలను గుర్తించి నిష్పక్షపాతంగా సర్వే జరగాలని నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏండ్లుగా ఇల్లు లేకుండా అద్దె ఇళ్లల్లో దినసరి కూలీలుగా నివాసం ఉంటూ కాలం వెళ్లదీస్తున్న నిజమైన పేదలకు న్యాయం జరిగినప్పుడే ప్రజాపాలన అంటారని హితవు పలికారు. భద్రాచలం పట్టణంలో వరద బాధితులకు కరకట్ట నిర్వాసితులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ లతో పాటు అట్టి నిర్వాసితులకు నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. చాలామంది నిర్వాసితులు సొంత ఇంటిని వదులుకొని వేరే దగ్గరకి వెళ్లే పరిస్థితి లేదని వారి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు మూడు రంగుల జెండా కలర్ వేసిన అవి ముమ్మాటికి కేసీఆర్ నిర్మించిన ఇల్లేనని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం గ్రామపంచాయతీ ప్రజలందరికీ చాటింపు వేసి గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులు గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్. భారాస మండల నాయకులు అంబటి కర్ర కృష్ణ,గుంజా ఏడుకొండలు, గుంజ బాబు, బత్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ, బద్ది బాబి, మురాల డానియల్ ప్రదీప్, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, విద్యార్థి విభాగం నాయకులు రాసాల శివ, కార్మిక విభాగం నాయకులు చిట్టి మల్ల అనిల్ కుమార్ ,మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మీ, పూజల లక్ష్మీ, ప్రియాంక ,తెల్లం రాణి, బాడిస నాగరాజు, స్రవంతి తదితరులు ఉన్నారు.

# బాల సదనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి.

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌బాల సదనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 16, ప్రభాత వార్త:





బాల సదనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, దీనికి సంబంధించిన పనులను పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.బాల సదనంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు ఆహ్లాదం కోసం కల్పించాల్సిన ఆట పరికరాల పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..బాల సదనంలోని స్థలంలో ఉన్న బండలను తొలగించి భూమి చదును చేయాలని అధికారులకు తెలిపారు. అక్కడ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఉయ్యాల, జారుడు బండ, షటిల్ కోర్ట్ వంటి వివిధ ఆటలకు ఏర్పాటు చేస్తూ మంచి ప్లే ఏరియా సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాల సదనం భవనంలో అవసరమైన మరమత్తు పనులు చేపట్టాలని, భవనం గోడలపై ఆకర్షణీయమైన పెయింటింగ్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, బాల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, ఉన్నారు.

# జాతీయస్థాయి బాక్సింగ్ పోటీల్లో ఆధిత్య మోర్యకి సిల్వర్ మెడల్

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 16 ప్రభాత వార్త




ఢిల్లీలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాక్సింగ్ 7075 కేజీల విభాగంలో ఖమ్మం పట్టణానికి చెందిన మహంకాళి ఆధిత్య మోర్య సిల్వర్ మెడల్ సాధించాడు. ఈనెల 9వ తేదీ నుంచి15వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీల్లో ఆధిత్య మోర్య సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ ఘనత సాధించిన ఆధిత్య మోర్యని సోమవారం అతని తల్లిదండ్రులు, కోచ్ లు హర్ష, కార్తీక్ మరియు శ్రీ వశిష్ట కాలేజీ ఛైర్పర్సన్ లింగమనేని ప్రమీలరాణి అభినందించారు

# క్రీస్తు సంఘ సంస్కణ

### ఆయన ఉపదేశాలు ఆచరణీయం

### టి ఎన్ జి ఓస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక.

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త:

క్రైస్తవులు అత్యంత పవిత్రంగా ఆచరించే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా స్థానిక టి ఎన్ జి ఓస్ ఫంక్షన్ హాల్లో సెమి క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో క్రైస్తవ కుటుంబాలకు చెందిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రిస్మస్ శాంతికి ప్రతీక అన్నారు. ఏసుక్రీస్తు ఎన్నో ఇబ్బందులకు గురైనప్పటికీ తన శాంతి సందేశాన్ని ప్రపంచానికి తెలియపర్చారన్నారు. అతను చూపిన క్షమాగుణం అలవార్చుకోవాలని హితావుపలికారు. పరిశుద్ధాత్మతో జన్మించి శాంతి కోసం, కమాగుణం, పాపులను క్షమించలని, పేదలను అక్కున చేర్చుకునే అలవాటు అలవర్చుకోవాలని గొప్ప ఉద్దేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని, దీనికోసం తన ప్రాణాన్ని సైతం తృణప్రాయంగా అర్పించారని కొనియాడారు. ఆయన ఉపదేశాలు సర్వదా ఆచరనీయం అని పేర్కొంటూ వాటిని అలవార్చుకోవాలని కోరారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన టి జి ఓస్ రాష్ట్ర అధ్యక్షులు జె ఏ సి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, జె ఏ సి కో కన్వీనర్ ఉపాధ్యాయ సంఘ నాయకులు. దేవరకొండ సైదులు, టి జి ఓస్ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేల్పాద్రి , టి ఎన్ జి ఓస్ యూనియన్ నాయకులు కొణిదెల. శ్రీనివాస్, గుంటుపల్లి. శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గప్రసాద్, ఎస్ లలిత కుమారి టి ఎన్ జి ఓస్ మాజీ జిల్లా అధ్యక్షులు రామయ్య, వల్లపు వెంకన్న, ఆయుష్. ప్రకాష్, యర్రా రమేష్, శ్రీధర్ సింగ్, హరికృష్ణ, తాల్లూరి శ్రీకాంత్, శ్రీధర్ సింగ్, చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్, గురుమూర్తి, గంగవరపు బాలకృష్ణ, రాధాకృష్ణ, పెద్దపుల్లయ్య, అవినాష్, ప్రవీణ్, అనంతరాములు, సి హెచ్ కృష్ణ, శ్రీనివాసరావు, కందుల విజయ్, మమత, అలాగే నాల్గవ తరగతి యూనియన్ అధ్యక్షులు బిక్కు, కార్యదర్శి వెంకటరమణ, నాలుగోతరగతి ఉద్యోగులు హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కోడి లింగయ్య ,డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటేశ్వరావు, ఈ కార్యక్రమానికి పాస్టర్లు సత్యపాల్, నామా శ్యాంసుందర్ లు క్రిస్మస్ యొక్క గొప్పతనాన్ని తెలియజేసి కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు...






# అట్టహాసంగా సిఎం కప్ క్రీడా పోటీలు

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 16, ప్రభాత వార్త:

పల్లెల నుంచి ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా, రాబోయే రోజుల్లో 2028 ఒలింపిక్స్ లో కచ్చితంగా తెలంగాణ నుంచి పతకాలు సాదించడమే లక్ష్యంగా సిఎం కప్ క్రీడా పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రారంభమయ్యాయి.ప్రతిభకలిగిన క్రీడా కారులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది.



యువత వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లాలి అని అంతే కాకుండా ఒలింపిక్ స్థాయి కి ఎదగాలి అనే ఉద్దేశంతో ఈ సి ఎం కప్ 2024 క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు.సోమవారం సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మం లో సిఎం కప్ క్రీడా పోటీలు జిల్లా స్థాయి పోటీలకు మండలాల పట్టణాల నుండి గెలుపొందిన వారు రావటం జరిగింది. మొత్తం మండల, పట్టణ స్థాయి నుండి 870 మంది హాజరుకావటం జరిగింది. వాలీబాల్, కరాటే, కబడ్డీ, టేబుల్ టెన్నిస్ వలు క్రీడా విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనతో గౌస్ పాషా జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి , ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా అసోసియేషన్ సభ్యులతో ప్రారంబించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసి యేషన్ సెక్రటరీ శ్రీ.క్రిష్టఫర్ బాబు , శీటినీ ఎస్ జి ఎఫ్ సెక్రెటరి నరసింహా మూర్తి , హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ డా., రఘునందన్ , అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరి .యం.డి. షఫీ , జుడో అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాసరావు , టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ సాంబమూర్తి, కరాటే అసోసియేషన్ సెక్రటరీ రాము , కోచ్ లు శ్రీ.యం.డి గౌస్అథ్లెటిక్స్ కోచ్, వాలీబాల్ కోచ్ యం.డి అక్బర్ అలీ , వుషు కోచ్ శ్రీ పరిపూర్ణ చారి , బాడ్మింటన్ కోచ్ శ్రీ. హరీష్ , బాస్కెట్ బాల్ కోచ్ చంద్రకాంత్, , ఆర్చరీకోచ్ నగేష్ , స్విమ్మింగ్ కోచ్ కొండల రావు , లాన్ టెన్నిస్ కోచ్ కైలాష్ , మరియు అన్ని మండలాల పిడి లు,పి ఈ టీ లు మొత్తం 74 మంది, స్టేడియంసిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్, బహుమతుల ప్రధానోత్సవం చేయటం జరిగింది.

# ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మేయర్

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 16 ప్రభాత వార్త

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ప్రజావాణి ప్రతిసోమవారంకొనసాగుతుందన్నారు. కార్పొరేషన్ పరిధిలోగల ప్రజలందరికీ శాఖపరమైన సమస్యలను నేరుగా దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిష్కారం అయ్యే విధంగా అన్ని శాఖల అధికారులు అందు బాటులో ఉండి ప్రజల సమస్యలను సులువుగా పరిష్కరిం చబడు తున్నాయన్నారు ఇందిరమ్మ ఇళ్లలు ఎంక్వయిరీ కి వచ్చిన అధికారులు మరొకసారి ఈ నెల ఆఖరి వరకు ఎంక్వయిరీ కి వస్తారని ఎవరు ఆందోళన చెందొద్దని తెలిపారు. ఎంక్వయిరీ కు వచ్చిన సమయంలో ఇంటి వద్ద లేని వారికి మరొకసారి ఎంక్వయిరీ నిర్వహిస్తారని ధైర్యం చెప్పారు ఆరు గ్యారంటీల పథకాలలో లబ్ధి పొందని వారు కరెంటు, గ్యాస్, దరఖాస్తుల లోపాలు ఉంటే మరొకసారి స్పెషల్ డ్రైవర్ని నిర్వహిస్తామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సహాయ కమిషనర్ మహమ్మద్ షఫీ ఉల్లా, మేనేజర్ విజయానంద్, ఏసీపీ వసుంధర, డి ఈ మాధవి, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, శానిటేషన్ సూపర్వైజర్, ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.






# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16 :*



మణుగూరు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మణుగూరు వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు సోమవారం సందర్శించి పరిశీలించారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన క్వింటాకు రూ.500 బోనస్ రైతులకు రావాలంటే తప్పనిసరిగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లలో నిమ్ముశాతాన్ని, తూర్పాల యంత్రాలను పరిశీలించినట్లు తెలిపారు. వరికోతల అనంతరం వరిగడ్డిని తగలబెట్టడం ద్వారా భూముల్లో పంటకు కావాల్సిన పోషకాలు చనిపోవడం జరుగుతుందని, గడ్డిని తగలబెట్టవద్దన్నారు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో భూనిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**- భద్రాచలం ఐటీడీఏ అధికారులకు సామాజిక కార్యకర్త కర్నె బాబు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16 :*



సింగరేణి సంస్థ మణుగూరుఏరియాలో ఓపెన్‌కాస్ట్‌ల వలన భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. మణుగూరు మండలంలో భూములు కోల్పోయిన కొత్తమల్లేపల్లి, న్యూయగ్గడిగూడెం, అయోధ్యనగర్, కొత్తకొమ్ముగూడెం, కొత్తకొండాపురం, న్యూపద్మగూడెం, మదీనానగర్, రైల్వేస్టేషన్ బీసీ కాలనీ, జయశంకర్‌నగర్, కేసీఆర్‌నగర్ గ్రామాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నిరుద్యోగులకు తొలిప్రాధాన్యతగా మణుగూరు ఏరియాలో ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్వాసితులకు తగున్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# ముమ్మరంగా ఇందిరమ్మఇండ్ల సర్వే

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16 :*



మణుగూరు మండలంలోని కూనవరం గ్రామంలో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు గుడిపుడి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాదరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు వల్లభనేని ఉపేందర్, వాహిద్, సత్యనారాయణ, ఇజహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు కాపాడాలి

**- సింగరేణి బ్లాస్టింగ్, దుమ్ముధూళితో అనారోగ్యంపాలవుతున్న ప్రజలు**

**- మణుగూరు మున్సిపాలిటీని పంచాయతీగా మార్చాలి**

**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16 :*



సింగరేణి ఓపెన్‌కాస్టులలో జరుగుతున్న బ్లాస్టింగ్‌ల వలన ఇండ్లు ధ్వంసమవుతున్నాయని, బొగ్గు లారీల వలన వచ్చే దుమ్ముధూళితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, ప్రజలప్రాణాలను కాపాడాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఓసీలో జరుగుతున్న బ్లాస్టింగ్‌ల వలన రాజుపేట, విఠల్‌రావునగర్, కొత్తకొండాపురం గ్రామాలలో ఇండ్లు ధ్వంసమవుతున్నాయని, బొగ్గు లారీలవలన దుమ్ముధూళితో గ్రామాల ప్రజలు శ్వాసకోశ వ్యాధుల భారినపడుతున్నారని అన్నారు. ఇప్పటికే అనేకసార్లు సింగరేణి యాజమాన్యానికి, ఏరియా అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. జిల్లా కలెక్టర్ ఈ గ్రామాలలో పర్యటించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి జిల్లా కలెక్టర్ గ్రామాల ప్రజల సమస్యలపై వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీలో మారుమూల గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీలో సుమారు 25గ్రామాలలో సీపీఐ బృందం పర్యటించడం జరిగిందని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. అధ్వాన్నంగా పారిశుధ్యం పనులు ఉన్నాయని, కొన్ని గ్రామాల్లో విద్యుత్‌లైట్లు కూడా లేక రాత్రివేళల్లో చిమ్మచీకట్లో ఉంటున్నారని, ముఖ్యంగా మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీలుగా మార్చాలని అన్నారు. అన్నారం, కమలాపురం, చినరావిగూడెం గ్రామాలలో అత్యధికంగా దళితగిరిజనులే ఉన్నారని, వారికి ఉపాధి పనులు లేక ఇతరప్రాంతాలకు కూలీపనులకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీని గ్రామపంచాయతీలుగా మార్చడం వలన ఉపాధిహామీపనులు కల్పించడం జరుగుతుందని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు పంచాయతీలుగా మార్చాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ సీపీఐ కన్వీనర్ సరెడ్డిపుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, పట్టణ అధ్యక్షులు దుర్గ్యాల సుధాకర్, జీవీ, తోట రమేష్, సీతారాములు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి చర్యలు

**- మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16 :*



మణుగూరు మండలంలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావులు తెలిపారు. వారు సోమవారం రైన్‌వాటర్ ప్రాజెక్టు టీమ్, స్టూడియో పంచతంత్ర టీమ్‌తో కలిసి మండలంలోని కొండాయిగూడెం పుష్కరఘాట్, పగిడేరు హాట్‌వాటర్‌స్ప్రింగ్స్, మణుగూరు ఓపెన్‌కాస్టలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డికి బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16 :*

మణుగూరు శ్రీవిద్యాభ్యాస పాఠశాల నిర్వాహకులు బి.జగన్మోహన్‌రెడ్డి న్యూఢిల్లీలో అత్యంత ప్రతిష్టాత్మక బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును సోమవారం అందుకున్నారు. బహుజన సాహితీ అకాడమీ వారు న్యూఢిల్లీ ఆంధ్ర అసోసియేషన్ భవన్‌లో నిర్వహించిన నేషనల్ కాన్ఫిరెన్స్‌లో బండా జగన్మోహన్‌రెడ్డికి బిబిస్వరణ్‌కౌర్‌జీ, ఢిల్లీ శాసనసభ్యులు వికేష్‌రవిజీ, మునిపర్‌సింగ్‌పచ్చ, బహుజన సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రమణ్యన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతమ్, సిద్ధార్థసుమన్, ప్రవీణ్, హనుమాండ్ల విష్ణు, నల్లా జ్యోతి, కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*అశ్వాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త.*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం మొండికుంట సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు ,పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మణుగూరులోని శేషగిరి నగర్ కు కేదం లింగమూర్తి (49) తన తిశ 20 తిరీ 1393 నెంబరు గల పల్సర్ మోటార్ సైకిల్ పై కొత్తగూడెం నుండి మణుగూరు వెళ్తుండగా, ఎదురుగా వేగంగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని, మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి, కేసు నమోదు చేసుకుని, గుర్తుతెలియని వాహనం పట్ల దర్యాప్తు చేపట్టారు.

# ప్రాణం తీసిన పబ్జి గేమ్

*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :*



పబ్జి గేమ్ ఆడుతుండగా తల్లి మందలించిందనే కోపంతో యువకుడు భద్రాచలం బ్రిడ్జి మీద నుంచి గోదావరిలో దూకి బలవన్మరణానికి పాల్పడిన ఘటన సోమవారం వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే శాంతినగర్ కాలనీ కు చెందిన కట్ట పవన్ ప్రదీప్ (21) ఈ నెల 13వ తేదీన ఇంట్లో పబ్జి గేమ్ ఆడుతుండగా తల్లి మందలించి ఫోన్ లాక్కోవడంతో అగ్రహావేశానికి గురైన యువకుడు ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. నాటి నుంచి తల్లిదండ్రులు యువకుడి గురించి అన్వేషించగా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతుడు కట్ట పవన్ ప్రదీప్ ఇంటర్ ఫెయిల్ అయ్యి సంవత్సరంన్నర నుంచి ఇంట్లో ఉంటూ పబ్జీ గేమ్‌కు అలవాటు పడ్డాడని, అనేకసార్లు మందలించినా మారలేదని, ఈ నెల 13వ తేదీన ఫోన్ లాక్కొని మందలించడం జరిగిందని, ఈ తరుణంలో ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడని మృతుడు తల్లి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొందని పట్టణ ఎస్సై రామకృష్ణ వెల్లడించారు. కేసు నమోదు చేసి అన్వేషించగా సీసీ కెమెరాల ద్వారా యువకుడు గోదావరి బ్రిడ్జి మధ్యకు వచ్చి గోదావరిలోకి దూకినట్లు రికార్డు అయిందని, దీంతో సోమవారం మృతదేహం కోసం కరుకు ప్రసాద్ బోటు సహాయంతో గాలించగా ... వినాయకుడి నిమజ్జనం ఘాట్ వద్ద మృతదేహం లభ్యమైందని తెలిపారు. దీంతో సంఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా తరలించి పోస్టుమార్టం అనంతరం మృతుడి తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించడం జరిగిందని ఎస్సై రామకృష్ణ వెల్లడించారు.

# దేశంలోనే అత్యున్నత విద్యాబోధనలతో 'సింగరేణి'

-విద్యతోపాటు, కళ, క్రీడలు, సంగీతంలో తర్ఫీదు
-ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ తరగతులు
-విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఆరోగ్య తరగతులు
-సింగరేణి వ్యాప్తంగా 12 పాఠశాలల్లో 7500 మంది విద్యార్థులు
-జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో కొత్త కోర్సులు
-సింగరేణి ఎడ్యుకేషనల్ సెక్రటరీ జి.శ్రీనివాస్



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ అంటే కేవలం బొగ్గు ఉత్పత్తి-ఉత్పాదకతల్లోనే అగ్రగామిగా ఉంటూ వస్తుందని ఇప్పుడు సింగరేణి విద్యాసంస్థలను సైతం దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రణాళికలను రూపొందించి విద్యాప్రమాణాలను పెంచనున్నట్లు సింగరేణి ఎడ్యుకేషనల్ సెక్రటరి జి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఇల్లెందు సింగరేణి పాఠశాలలో పది విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదిలో విద్యార్థులు మంచి మార్కులు వచ్చేందుకు పిల్లలను భయంతో కాకుండా స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ చదువుపై శ్రద్ధకలిగేలా ప్రయత్నించాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పాత్ర కంటేకూడా ఇంటి వద్ద తల్లిదండ్రుల బాధ్యత ఎక్కువని అన్నారు. పిల్లలను సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచాలని పేర్కొన్నారు. కేవలం మూడు మాసాలే పరీక్షలకు సమయం ఉన్నందున పాఠశాలలో అన్ని ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా సింగరేణి విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 12 పాఠశాలల్లో మొత్తం 7500 మంది విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ విద్యార్థులందరూ తన సొంతబిడ్డల్లా చూసుకుంటూ చదువుల్లో అత్యున్నత ప్రతిభ చూపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇటీవలే ఇల్లెందు, కొత్తగూడెం, మణుగూరు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను ఒకే వేదికగా శిక్షణ తరగతులను నిర్వహించి వారి సలహాలు సూచనలతో పాటుగా విద్యాబోధనపై శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాలల్లో కేవలం చదువుకే ప్రాధాన్యతను ఇవ్వకుండా క్రీడలు, సంగీతం, కళలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక టీచర్లను నియమించనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయడంతో పాటుగా వారి చరిత్రను సంక్షిప్తంగా విద్యార్థుల ముందుకు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సీఎండీ బలరాంనాయక్ సింగరేణి విద్యాసంస్థలను బలోపేతం చేయాలనే దృఢసంకల్పంతో ఉన్నారాన్నరు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవ్వకుండా విద్యాబోధన, ఆరోగ్యం పట్ల శ్రద్ధవహిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో సైతం పటిష్ట బోధనతోపాటుగా అదనంగా ఒకేషనల్ కోర్సులను తీసుకొస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులను ఒలంపియాడ్ పరీక్షలకు సైతం సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఈ ఒలంపియాడ్ పరీక్షల్లో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారని సింగరేణి చరిత్రలో ఇదే ప్రథమమన్నారు. వచ్చే జనవరిలో నిర్వహించనున్న ఒలంపియాడ్ పరీక్షలకు సైతం సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎండీ సహకారంతో వీలైనంత మేరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో సింగరేణి విద్యాసంస్థలు దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో పేరు ప్రఖ్యాతలను సాధించేందుకు సన్నద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఏరియా జీఎం వీసం కృష్ణయ్యను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పీవైఎల్ నాయకుల అరెస్టును ఖండిద్దాం




**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న పీవైఎల్ నాయకులపై లాఠీ ఛార్జీ, అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని పీవైఎల్ రాష్ట్ర నాయకులు మోతీలాల్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖలలోని 1.91లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, బెల్టుషాపులను అరికట్టాలని, డ్రగ్స్ దందాను నిలువరించాలనే ప్రధాన మైన డిమాండ్లతో హైదరాబాద్ అసెంబ్లీ వద్ద శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిపై దుర్మానుషంగా లాఠీ ఛార్జీ చేయడంతో పాటుగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్టులతో ఉద్యమాలను నిలవరించలేరని ఉద్యమాలుక మరింత ఉపిరిపోయడమే అవుతుందని హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యక రవి, తరాచంద్ తదితర నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజా,యువత సమస్యలపై పోరాడే హక్కులను సైతం కాలరాసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరమవుతాయన్నారు.

## జీఎంను సన్మానించిన పీఎస్ఆర్ యువసేన నాయకులు



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఇల్లెందు ఏరియా జీఎంగా నూతనంగా బాధ్యతలను చేపట్టిన వీసం కృష్ణయ్యను పీఎస్ఆర్ యువసేన నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన పీఎస్ఆర్ యువసేన నాయకులు ఆవునూరి గణేశ్, ఐఎన్టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు, అశోక్, రామకృష్ణ జీఎంను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా పురోభివృద్ధికి కృషి చేయాలని నూతన గనుల ఏర్పాటు రొంపేడు ఓసీ ప్రారంభం త్వరితగతిన చేపట్టాలని కోరారు. బొగ్గుట్ట అభివృద్ధికి సింగరేణి నిధులను కేటాయించి సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు.

## అబ్బయ్య కుటుంబాన్ని పరామర్శించిన డా.రవి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య కుటుంబాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ ఛైర్మెన్, నియోజకవర్గ నాయకుడు వైద్యుడు గుగులోత్ రవి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల్లో మనోధైర్యాన్ని నింపారు. అబ్బయ్య రాజకీయాలలో అజాతశత్రువుగా నిలిచిపోతాడని అన్నారు. రాజకీయ వివాదాలకు దూరంగా ప్రజల మనిషిగా మంచి గుర్తింపును సాధించారన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి అందించిన తోడ్పాటును ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అబ్బయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వైస్ ఛైర్మన్ బియన్ గోపాల్, మాజీ కౌన్సిలర్ ధరావత్ కృష్ణ, పసిక తిరుమల్, ఐఎన్టీయూసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ లింగాల జగన్నాథం, అన్నం సత్యనారాయణ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలైకి పోయి వద్దుమా..



**గుండాల, ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి మండల దీక్షను 41రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో చేసి ఇరుముడులతో అయ్యప్ప దర్శనానికి గుండాల నుంచి అయ్యప్పలు బయలెల్లారు. సోమవారం ముందుగా రామాలయంలో పూజారులు ఎస్.వెంకన్న, సనత్ ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. అనంతరం నటరాజన్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి అభిషేకం చేసి స్వాములకు ఇరుముడులు కట్టారు. ఈ సందర్భంగా స్వాములు అయ్యప్ప శరణఘోష, శరణాలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు యాసారపు రవి, సురేష్; గుండెబోయిన నాగరాజు, తొడోజు సురేశ్, వెలిశాల నరేశ్, యాకరాజు, మానాల ఉపేందర్, శ్రీను, పిల్లి కృష్ణ, యాసారపు యాకయ్య, సంతోష్, అనిల్, సుధాకర్, మహేశ్, ఉప్పు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష తగదు..

*- జీతాలు పెంచుకుంటే ..? సింగరేణి డేను బ్లాక్ డే గా నిరసనలు జరుపుతాం...*



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోగా, కోల్ ఇండియా వేతనాలు ఇస్తామని హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం వల్ల సింగరేణి కార్మికుల పై వివక్షత చూపడం ఎంతవరకు సమంజసం అని సింగరేణి యాజమాన్యాన్ని , కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈరోజు జరిగిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో జరిగిన సభలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఎస్సీ కేవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికుల వలె పనిచేస్తూ సింగరేణి అభివృద్ధిలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న లాభాల వాటలో తమ వంతు కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు జీతాలు పెంచకుండా వారి జీవితాలతో చెలగాటమాడటం సరైనది కాదన్నారు. జీతాలు పెంచుతామని ఈఎస్ఐ, అమలు చేస్తామని, ఏడవ తారీఖు లోపే జీతాలు చెల్లిస్తామని, అన్ స్కిల్డ్, సెమిస్కిల్డు, హైస్కిల్డు వేతనాలను సమీక్ష చేసి నైపుణ్యం గల కాంట్రాక్టు కార్మికులకు వారి వేతనాలు పెంచుతామని చెప్పి సంవత్సరాలు గడిచిపోతున్నా , ఇంతవరకు ఎటువంటి జీతాలు పెంచలేదని ఆయన అన్నారు. డిసెంబర్ 23న నిరసన దినాలుగా తెలుపాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఎస్సీ కేవీఎస్ పిలుపునిచ్చిందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి ,సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు భూక్య రమేష్, వినయ్, నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*

రాష్ట్రంలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజె రమేష్ మాట్లాడుతూ సమగ్ర శిక్షాకార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ,ప్రతి సంవత్సరం రింగేజ్ చేసుకునే పద్ధతిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు మార్పు అంటే టీఎస్ ను టీజీగా, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చటం కాదని మార్చాల్సింది. సిఐటియు తరఫున సంఘీభావం తెలియజేసిన వారిలో జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి కోశాధికారి జి.పద్మ ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్, సహాయ కార్యదర్శి కె సత్య జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ సత్రపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## సిరులు కురిపిస్తున్న సన్న వడ్లు

**- క్వింటాకు 500 బోనస్ చెల్లిస్తున్న ప్రభుత్వం**

**- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు**



*రుద్రంపూర్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*

సన్నవడ్లు రైతులకు సిరులు కురిపిస్తోందని, క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. చుంచుపల్లి మండలంలోని పెనగడప, రాంపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, అక్కడ ధాన్యం ఆరబెట్టుకొన్న రైతులతో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లడాతు, కొత్తగూడెం సహకార సంఘం పరిధిలో సన్న రకం వడ్లు పండించిన రైతుల ముఖం లో సంతోషం వ్యక్తం అవుతుంది . కొత్తగూడెం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వడ్లు కొనుగోలు చురుకుగా సాగుతుంది . లావు వడ్ల కంటే ప్రభుత్వం సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ కల్పిస్తుంది . దీంతో సన్న రకం వడ్లు పండించిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని . సొసైటీ పరిధిలో చాలామంది రైతులకు 500 రూపాయలు బోనస్ వచ్చిందని మిగతా వారికి కూడా త్వరలోనే వారి ఎకౌంట్లో జమ అవుతాయని , యాసంగి సీజన్లో కూడా సన్న రకం వరి సాగు చేయాలని గ్రామాలలో రైతులకు అవగాహన కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు . రైతులు తప్పని సరిగా ప్రభుత్వం విధించిన నిబంధనలు పాటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల ఏఈవో యం మమత, రైతులు పులిచర్ల విశ్వనాథం, మన్నె లక్మన్ రావు, చింతాల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై కి తరలిన అయ్యప్ప భక్తులు

*కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

40 రోజులు కఠోర దీక్ష అనంతరం అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకొని శబరిమలైకు అయ్యప్ప స్వామి దర్శనానికి సోమవారం తరలి వెళ్లారు.కామేపల్లి శివాలయంలో,షిరిడి సాయిబాబా మందిరంలో,రామకృష్ణాపురంలోని సువర్చల సహిత హనుమాన్ దేవాలయంలో సుమారు 60 మందికి పైగా అయ్యప్ప దీక్ష స్వాములు గురు స్వాములు చేత ఇరుముడి కట్టించుకున్నారు.భక్తులు తోపాటుబంధువులు, స్నేహితులు దేవాలయాలకు తరలిరావడంతో అయ్యప్ప నామంతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.ఈ కార్యక్రమంలోగురుస్వాములుమొండ్రుపుల్లయ్య, ఆరుద్ర బ్రహ్మం, తంగిళ్ళపల్లి తిరుపతయ్య, కన్నమాల వెంకన్న, భాగం రామారావు, కన్నమాల రాంబాబు తో పాటు దీక్ష స్వాములు గుగ్గిల రవి, జర్పల రామారావు, అజ్మీర మహేందర్ శబరిమలైకి తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

## నిష్పక్షంగా ఇందిరమ్మ ఇళ్ళ సర్వే

*దమ్మపేట రూరల్, డిశంబర్ 16, ప్రభాతవార్త :*



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని, సర్వే నిష్పక్షంగా జరుగుతుందని ఎయంసి చైర్మన్ హామీ ఇచ్చారు. పట్వారిగూడెం లో సోమవారం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి పాల్గొన్నారు. అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశానుసారంగా స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయితీ అధికారులు కలిసి సర్వే జరిపారు. ప్రతి ఇంటికి తిరిగి వివరాలు సేకరించారు. గతంలో ఏమైనా ఇందిరమ్మ ఇండ్లను పొందారా...? లేదా...? స్వంత నివాస స్థలం ఉందా..? లేదా..? ప్రస్తుతం ఎటువంటి నివాసంలో ఉంటున్నారు...? ఆర్థిక పరిస్థితి ఏమిటి..? వంటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసం శ్రీనివాసరావు, చెలికాని ప్రసాదరావు,రెడ్డిమళ్ళ చిట్టినాయనా,కూరం అర్జునరావు,యువజన నాయకులు వాసం వేణు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామాలయ శంఖుస్థాపనలో గవర్నర్ ముఖ్య సలహాదారుడు



*దమ్మపేట రూరల్, డిశంబర్ 16, ప్రభాతవార్త :*

మండల పరిదిలోని సీతారాంపురం గ్రామంలో ఆదివారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేత శంఖుస్థాపన జరుపబడిన కోదండ రామాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ముఖ్య సలహాదారుడు జమలాపురం భవానీ శంకర్ ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్బంగా హిందూ మత అభివృద్ధికి కృషి చేస్తున్న సీతారాంపురం ప్రజలను ఆయన అభినందించారు. ఆలయ ప్రాంగణం స్థలాన్ని మొత్తం పూర్తిగా పరిశీలన చేశారు. ఈ ప్రాంతంలో కోదండ రామాలయాన్ని నిర్మించాలని గ్రామస్థులు సంకల్పించుకోవడం చాలా సంతోషకరమని, ఏదేని అవసరాలుంటే తాను తప్పకుండా సహకరిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జల్లిపల్లి కిషోర్,వెంకటేశ్వరరావు,నెల్లూరు గోపాల కృష్ణ,సత్యనారాయణ,జల్లిపల్లి అప్పారావు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులు దీపాలంకరణ పోటీలు



*రుద్రంపూర్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియాలో సింగరేణి దినోత్సవ వేడుకలు2024 సందర్భంగాబెస్ట్ ఎన్విరాన్మెంట్ హౌస్ మరియు రుద్రంపూర్, గౌతంపూర్ మహిళలకు మరియు జిఎం ఆఫీస్ మహిళా ఉద్యోగులకు దీపాలంకరణ పోటీలుసోమవారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతంపూర్ సేవ సభ్యులకు మరియు జిఎం ఆఫీస్ మహిళా ఉద్యోగులకు సింగరేణి దినోత్సవ వేడుకలు2024 పురస్కరించుకొని ప్రగతి వనం, రుద్రంపూర్ నందు దీపాలంకరణ (ముగ్గుల) పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవ ప్రెసిడెంట్ జి. మధురవాణి షాలేం రాజు హాజరై ఈ పోటీలను ప్రారంభించారు.అలాగే రుద్రంపూర్, గౌతమ్ పూర్ త్రీ ఇంక్లైన్ లోని బెస్ట్ ఎన్విరాన్మెంట్ హౌస్ కొరకు రిజిస్ట్రేషన్ ఎంచుకున్న హౌస్లను బెస్ట్ ఎన్విరాన్మెంట్ హౌస్ కమిటీ మెంబర్ డిజిఎం (ఐఈడి) ఎన్.మోహన్, సీనియర్ పిఓ ఎం.మురళి, సివిల్ ఇంజనీర్ రాజారామ్ గారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పద్మజా రాణి కోటి రెడ్డి, ఏజిఎం(ఫైనాన్స్) కే. హన సమలత, ఎం హేమలత మురళి, డిజిఎం (ఐఈడి) ఎన్.మోహన్, సీనియర్ పిఓలు, ఎం. మురళి, జి.సంఘమిత్ర, సివిల్ ఇంజనీర్ రాజారాం, సేవ సెక్రటరీలు అనిత, సేవ సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు



*దమ్మపేట, ఏజెన్సీ, డిసెంబర్ 16 ప్రభాతవార్త :*

శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో సోమవారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ధనుర్మాస ఉత్సవాలు నెలరోజులపాటు జరుగుతాయని, దీనికోసం ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసామని ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వీరేశ్వర రావు తెలిపారు. సోమవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు జనవరి 14 వరకు నిత్యం సుప్రభాత సేవ ,ఆరాధన ,ఆరాగింపు సేవా ,తదితర పూజలు నిర్వహిస్తారు. శ్రీ గోదా దేవి అమ్మవారి సేవ ,ప్రతిరోజు గ్రామంలో ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు కొనసాగుతుందని చెప్పారు. సోమవారం ఆలయంలో పసుమర్తి వీరేశ్వర దంపతులు పూజలు నిర్వహించారు. నెలరోజుల పాటు జరిగే ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.


## ముష్టిబండలో రావి సీతయ్య 2వ వర్ధంతి సభ




*దమ్మపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ముష్టిబండ గ్రామంలో కామ్రేడ్ రావి సీతయ్య వర్ధంతి సభను సోమవారం నిర్వహించారు. ఈ క్రమంలో నాయకులు రావి సీతయ్య స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను ఎగుర వేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా కమిటి సభ్యులు దడ్డ లక్ష్మినారాయణ, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావులు మాట్లాడుతూ రావి సీతయ్య రైతుల కోసం, కష్టజీవుల కోసం, అణగారిన వర్గాల ప్రజల కోసం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని ఆయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలికపోగు శ్రీనివాసరావు, ప్రశాంత్, జగన్నాధం శ్రీనివాసరావు, చీకటి వెంకట లక్ష్మినారాయణ, కొలికపోగు జగపతి, లక్ష్మణ్, చిట్యాలరావు, కూకలకుంట భద్రయ్య, రవికుమార్, రావి సీతయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చీపురుగూడెం కామన్ మెనూ ప్రారంభోత్సవం





*దమ్మపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చీపురుగూడెం ఆశ్రమ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత అధ్యక్షతన కామన్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన నూతన మెనూ చార్జీని పిల్లల తలితండ్రుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. పాఠశాలలో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, ఎన్ వెంకటేశ్వరావు, జోగారావ్, ముత్తయ్య, వీరాస్వామి, రాములు, గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైల్వే శాఖ భూములు ఇండ్లు తీసుకునే ప్రయత్నమును నిలుపుదల చేయాలి

## మా అనుమతి లేకుండా పత్రికా ప్రకటన ఎలా ఇస్తారు మాకు న్యాయం చేయండి రైతుల గోడు జాయింట్

### కలెక్టర్ భూ సేకరణ అధికారికి వినతి



*కారేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మా రైతుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రైల్వే శాఖ భూములను ఇండ్లను తీసుకునే క్రమంలో ఈనెల 10వ తేదీన ఓ పత్రికలో (వార్త కాదు) వచ్చిన పత్రికా ప్రకటన పట్ల అభ్యంతరం తెలుపుతున్నామని మాకు న్యాయం చేయాలని కోరుతూ కారేపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం ఖమ్మం జాయింట్ కలెక్టర్ భూ సేకరణ అధికారి రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. రైతులు అందజేసిన వినతి పత్రంలో సింగరేణి రెవెన్యూ పరిధిలో వ్యవసాయ భూమి సింగరేణి గ్రామపంచాయితీలో మేము నివాసం ఉంటున్నామన్నారు. ఇండ్లు, ఇండ్లస్థలాల భూమిని డోర్నకల్ భద్రాచలం రోడ్ వరకు రెండవ రైల్వేలైను కారేపల్లి రైల్వే జంక్షన్ సమీపంలో డంపింగ్ అనే స్పెషల్ ప్రాజెక్టు అవసర నిమిత్తం తీసుకోనునటకు ఈ నెల పదవ తేదీన నవ తెలంగాణ దినపత్రిక ద్వారా రైల్వేశాఖ సికింద్రబాద్ నుండి ప్రచురించారు. మాకు ఇప్పటి వరకు ఎలాంటి నోటీసు మా నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని రిజిస్ట్రేషన్ జనరల్ రెవెన్యూ గ్రామము కావడంతో మా భూములు ఎకరా కోటి రూపాయాలు, ఇంటి స్థలం గజం రూ.10000లు విలువ కలిగి రెండు పంటల ఆధాయం భూమి, లక్షల విలువ చేసే ఇండ్లు, ఇండ్ల స్థలం కోల్పోయే ప్రమాదం ఉన్నది. మాకు ప్రత్యామ్నాయ భూమి, ఇంటి స్థలం, ఇండ్లు కేటాయించాలని భూమి నిర్వాహితు లకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని గతంలో కేంద్రప్రభుత్వం గనులశాఖ మంత్రిగారు ప్రకటనలో తెలిపి ఉన్నారన్నారు . మా అనుమతులు లేకుండా భూములు, ఇండ్లు, ఇండ్లస్థలాలును సుమారు 11 ఎకరాల 35 గుంటల భూమిని తీసుకోనే రైల్వేశాఖ ప్రయత్నాన్ని విరమించుకోవాలని తమరి ద్వారా మాకు న్యాయం చేయగలరని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగర శ్రీను ముళ్ళ ఏకాంబరం సాంబశి ముక్క వెంకటేశ్వర్లు సోమందుల వెంకటేశ్వర్లు అన్నపూర్ణ హైమావతి రేవతి ఎస్.కె హుస్సేన్ బి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ, రైతు భరోసాను తక్షణమే అమలు చేయాలి

*కొణిజర్ల డిసెంబర్ 16 ప్రభాత వార్త :*


కొణిజర్ల : రైతు రుణమాఫీ, రైతు భరోసాను తక్షణమే అమలు చేయాలని అమలు చేయాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ యర్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు రుణమాఫీని తక్షణమే చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో కొణిజర్ల తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యర్రాబాబు మాట్లాడుతూ డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ విషయంలో రైతులను నిరాశ పర్చిందని ఆయన అన్నారు. రెండు లక్షల పైబడి రుణం ఉన్న రైతులకు కూడా రుణమాఫీ చేస్తామని ప్రకటించి అసలు రెండు లక్షల లోపు రైతులకు కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. రైతు భరోసా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నాన్చివేత ధోరణిని అవలంభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని అందరికీ అమలు చేయాలని, కుటుంబానికి రెండు లక్షల పైగా ఉన్న రుణాలును రెండు లక్షల వరకు మాఫీ చేయాలన్నారు. రైతు భరోసా కింద ఇచ్చే పెట్టుబడి సహాయం రెండు ఖరీప్, రబీ కలిపి ఎకరానికి 15వేల రూపాయలు తక్షణం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు లక్షలు పైగా ఋణం ఉన్న రైతులు అదనంగా ఉన్న డబ్బులు చెల్లించిన ప్రభుత్వం వారి ఋణం మాఫీ చేయకుండ తిరిగి లోన్ ఇవ్వకుండ తీవ్ర ఇబ్బందులుకు గురి చేస్తుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ పోరాటాలను అణిచి వేస్తుందని, రైతులు ను అణిచి వేసిన ప్రభుత్వాలేవి మనుగడ సాగించిన ధాకలాలు లేవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘంనాయకులు పివి రావు, స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారాములు, తండు సోమయ్య, గడల శ్రీను, కొమ్మిన వెంకయ్య, సైదులు, కడప బాబు, ఎర్ర కేశవులు, బండారు పుల్లయ్య, తిప్పతిరామారావు, రజాక్, దడిపిన్నివెంకటేశ్వర్ల, కొమ్మిని నరసింహారావు, బండారు మల్లికార్జున్, భాస్కరరావు, రాములు, ప్రసాద్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకోదండ రామాలయంలో ధనుర్మాస పూజలు ప్రారంభం


## సాయిబాబా మందిరంలో శివునికి అభిషేకాలు

*వైరా, డిసెంబర్16, ప్రభాతవార్త:*

వైరా శ్రీకోదండ రామాలయంలో నెల రోజులపాటు జరిగే ధనుర్మాస పూజలు ఉదయం 6.43 నిముషాలకు ప్రారంభమయ్యాయి. కోదండ రామాలయంలో వేంంచేన్న రామచంద్రస్వామి వారికి గోదారంగ నాయకులకు నెల రోజులు సుప్రభాత సేవకు బదులుగా తిరుప్పావై లచ్చి సేవాకాలం గోదా



రంగనాయకుల అష్టోత్తర శతనామార్చన మహిళా భక్తులచే మంగళహారతులు విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం జరిగిది. విశేష దివ్య హారతులు మహిళా భక్తులచే మంగళహారతులు జరిపించారు. అదేవిధంగా వైష్ణవాలయాల్లో



భక్తులు పూజలు నిర్వహించి ధనుర్మాస విశిష్టతను తెలుసుకున్నారు. వైరా సాయిబాబా మందిరంలో సోమవారం మార్గశిర ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాశివునికి అభిషేకం నిర్వహించారు. కోదండ రామాలయంలో శ్రీమాన్ ఆరుట్ల సతీష్ కుమార్చార్యులు మాట్లాడుతూ ధనుర్మాస అంటే దివ్య ప్రార్ధనకు అనువైన మాసమని తాను అనగా దేనికొరకు ప్రార్ధించడం అనువైన మాసమని తాను అనగా దేనికొరకు ప్రార్ధించడం అని అర్ధం అని సాంప్రదాయంగా మనం అనుసరించే మాసాల్లో ధనుర్మాసం ఒకటని, ఈ దక్షిణాయానికి చివరిలోను ఉత్తరాయానికి ప్రారంభంలో వచ్చే పవిత్ర మాసం దైవాన్ని అర్పించుకునే అనువైన మాసంగా ధనుర్మాసానికి పేరు ఉంది. మహావిష్ణువుకు ఎంతో ఇష్టమైన మాసం ధనుర్మాసం ధనుర్మాస ఉభయ సంధ్యలోను ఇంటిని శుభ్రం చేసి దీపారాధన చేయడం వలన దారిద్ర్యం తొలగి మహాలక్ష్మి అనుగ్రహిస్తుందని అష్టైశ్వర్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఈ నెల రోజులపాటు వైష్ణవాలయాల్లో ఉదయం పూట అర్చన తర్వాత స్వామికి నివేదించే ప్రసాదాన్ని విశేషించి చిన్నపిల్లలకు పెడతారరు. దీనికే బాల భోగమని పేరు ఉంది. సూర్యుడు ధనురాశిలో ప్రవేశించింది. మొదలు బోగి పండుగ దాకా వైష్ణవులు ధనుర్మాస వ్రతాన్ని చేస్తారని తెలిపారు.



అసలు ధనుర్మాసం అంటే సూర్యుడు ధనురాశిలో ఉన్న మాసమని తర్వాత ఆదిత్యుడు మకర సంక్రాంతి అని సంక్రాంతి శోభ అత్యంత మనోహరం నిత్యం తన లోకాన్ని ప్రకాశింపజేసే భానుడు మరింత తేజవంతంగా దర్శనమిచ్చే కాలని అని తెలిపారు. అనంతరం భక్తులకు పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# కట్ల రంగారావు జన్మదిన వేడుకలు



*వైరా, డిసెంబర్16, ప్రభాతవార్త:*

వైరా పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వంలో పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని కట్ల రంగారావు కుల పెద్దలు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం నాయకులు రేచర్ల నాగేశ్వరరావు, మాదినేని ప్రసాద్, మాదినేని లక్ష్మణ్, రేచర్ల పుల్లయ్య, రేచర్ల రాముడు, మూల దుర్గాప్రసాద్, ముదిగొండ మహేష్, పులి కృష్ణార్జునరావు, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, పోశం శ్యామ్, రేచర్ల సత్యం, పాశం రవికృష్ణ, రేచర్ల శ్రీకాంత్, రేచర్ల సతీష్, రేచర్ల చిన్న విశ్వనాథం, రేచర్ల పెద్ద విశ్వనాథం, నిమ్మల రాము, రాయి హుస్సేన్, దేవిశెట్టి మనిదీప్, ఆది శ్రీకాంత్, ముదిగొండ సురేష్, రేచర్ల రాము, బండ్ల కృష్ణ తదితరులు పాల్గొని పుట్టినరోజు శుబాకాంక్షలు తెలియజేశారు.

# రంగారావు జన్మదిన వేడుకలు




*వైరా, డిసెంబర్16, ప్రభాతవార్త:*

కాల్వ సుజాత అభిమాన సంఘం ఆధ్వరనయంలో సోమవారం టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు జన్మదిన వేడుకలను కట్ల రంగారావు నివాసం నంటు ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కట్ల రంగారావు కాంగ్రేస్ పార్టీలో అనేక పదవులు పొందాలని సీనియర్ నాయకుడైన రంగారావు సూచన సలహాలతో ఆయనకు అండగా ఆయన వెంట ఉంటామని కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు పేర్కొన్నారు. కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు అనుమోలు భాస్కర్‌రావు, గ్రంధి ప్రవీణ్, తాటికొండ రాము, కాంగ్రేస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైరనమన్ బిడికె.రత్నం, పాశం శ్యామ్, రవి, కట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రవిని అభినందించిన రాజశేఖర్

*వైరా, డిసెంబర్16, ప్రభాతవార్త:*



పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. వైరా మండల కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గొండెల రవిని శాలువాతో సన్మానించి మాట్లాడుతూ రవికి ఈ పదవి రావడం సంతోషదాయకమని కాంగ్రేస్ పార్టీలో పనిచేసే ప్రతిఒక్కరికి వారి కష్టానికి తగిన విధంగా పదవులు లభిస్తాయని పదవి రావడంతో పాటుగా బాధనయతలు ఇంకా పెరుగుతాయని వాటికి మరింత గుర్తింపు తెచ్చే విధంగా సేవ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్వ సుజాత అభిమాన సంఘం వైరా నాయకులు గ్రంధి ప్రవీణ్, తాడికొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## కాటా వేసిన ధాన్యం తీసుకెళ్లాలి ఎమ్మార్వో కి వినతిపత్రం ఇచ్చిన రైతులు



*వేంసూర్,డిసెంబర్ 16 ప్రభాతవార్త.*

వేంసూరు సొసైటీ పరిధిలోని రైతులు యాడ్ లోకి తీసుకొచ్చిన ధాన్యాన్ని అధికారులు నిబంధన లు ప్రకారంగా కాటా వేసిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా తీసుకెళ్లాలని రైతులు అధికారులను కోరుతున్నారు. మండలంలోని ఐదు సొసైటీలలో ఇప్పటికే 4 వేల ధాన్యం బస్తాలు కాటా వేసామని ఇంకా 60 వేల దాన్యం బస్తాలు కాటా చేయవలసి ఉందని వెంటనే ఆ బస్తాలు కూడా కాటా వేయాలని రైతు సంఘాల తరఫున వేంసూర్ రెవెన్యూ అధికారులకు సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సొసైటీ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా కాటాలు వేసి ధాన్యాన్ని తరలించాలని రైతులు వినతిపత్రంలో డిమాండ్ చేస్తున్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ 58,116 లు విరాళం



*సత్తుపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త*

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి 7వ లైన్లో నిర్మాణం జరుగుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి మందపాటి శ్రీనివాసరెడ్డి శ్రీమతి అనూష చిరంజీవులు వశిష్ట సాకేత్ తల్లి సరోజిని కుటుంబ సభ్యులు దేవాలయ నిర్మాణం కు విరాళంగా రూ58,116 .లు కుటుంబ సభ్యులు సోమవారందేవాలయ కమిటీకి అందజేశారు. వారిని వారి కుటుంబాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ..... ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ బాధ్యులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ శ్రీ ఉబ్బల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, దేవాలయ వ్యవస్థాపకులు శ్రీ రాగాల చంద్రారెడ్డి, చైర్మన్ శ్రీ సోమిశెట్టి శ్రీధర్ పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రంతోదాతలను సత్కరించడం జరిగింది.

## విద్యార్థులకు చలి దుప్పట్ల పంపిణీ



*అశ్వాపల్లి డిసెంబర్ 16ప్రభాతవార్త*

మండల కేంద్రంలో మర్కోడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఐ డి ఓ సంస్థ వారు రామారావు లక్ష్మణ్ సోమవారం పాఠశాల హెచ్ఎం ముత్తయ్య ఆధ్వర్యంలో చలి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య గారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా ఆదివాసులు విద్యార్థులు గుర్తించి ఐడిఓ సంస్థ సిఈఓ నరేందర్ రఫీ ఆదేశాల మేరకు నిరుపేద విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతంలో చలి ఎక్కువగా ఉండటంతో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడంతో వారికి వారి సంస్థ తరఫున వచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రవీందర్ బాలకృష్ణ లక్ష్మణ్ లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు త

## కల్లూరు శ్రీ కనకగిరి శివాలయంలో పోటెత్తిన భక్తులు



*కల్లూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

కల్లూరులో గల శ్రీ కనకగిరి శివాలయం నందు ధనుర్మాసం సందర్భంగా తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో కల్లూరు మండల వర్తక వ్యాపారులు, భక్తులు, తెల్లవారుఝాము నుండి ఓం నమశ్శివాయ నామంతో జపిసస్తూ పంచామృతాలతో పాలాభిషేకం, బిల్వాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్, అయ్యప్ప స్వాముల భక్త బృందం రాథోడ్ శ్రీనివాసరావు (రిపోర్టర్), గ్రామీణ బ్యాంక్ మేనేజర్, రిపోర్టర్ రాధాకృష్ణ, కర్నాటి అప్పిరెడ్డి, అచ్యుత్, బసవయ్య, ఆలయ అర్చకులు కర్రి ఆవుల నరసింహారావు, మహిళలు, అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు.

## వంగూరి మోసయ్య ధన్యజీవి: సిపిఎం



*తల్లాడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు వంగూరి మోసయ్య ధన్య జీవి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం నూతనకల్ శాఖ కార్యదర్శి శ్రీను అధ్యక్షతన ఏర్పాటు చేసిన మోసయ్య సంతాప సభలో రాంబాబు మాట్లాడుతూ మోసయ్య తాను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల కోసం ఎర్రజెండాను పట్టుకుని, తుది శ్వాస వరకు ఎర్రజెండాతోనే ఉన్నారని గుర్తు చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగేంత వరకు మనం చేసే పోరాటాలే వంగూరి మోసయ్యకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నాయకులు కళ్యాణం కృష్ణయ్య, నల్లమోతు మోహన్‌రావు, సత్తెనపల్లి నరేష్, వంగూరి లోకేశ్వరరావు, దారెల్లి కృష్ణ సుందర్‌రావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## జవానుకు సన్మానం



*వేంసూర్,డిసెంబర్ 16 ప్రభాతవార్త.*

పేదరికంలో పుట్టి వేంసూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి (బిఎస్ఎఫ్)భారత జవాన్‌గా ఎంపికై తను చదివిన పాఠశాల వి ఉపాధ్యాయులను జ్ఞాపకం చేసుకుంటూ పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిన షేక్.సాదిక్. సాధిక్ ను పాఠశాల తరఫున సత్కరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సాదిక్ ను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ తో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలి



*సత్తుపల్లి డిసెంబర్16 ప్రభాతవార్త*

సింగరేణిగనులలో రక్షణతో కూడిన బొగ్గునుఉత్పత్తిని సాధించాలని రక్షణ వారోత్సవ కమిటీ కన్వీనర్ జి ఎం ( ఆర్ అండ్ డి) ఆర్ నారాయణ రావు ఉద్యోగులకు సూచించారు. రక్షణ వారోత్సవాలు కమిటీ సభ్యులు సత్తుపల్లి మండలంలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ గని లో సోమవారం పర్యటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిఎం నారాయణరావు మాట్లాడుతూ సింగరేణి గనులలో ప్రతి ఉద్యోగస్తుడు రక్షణతో కూడిన బొగ్గునుఉత్పత్తి సాధించాలని ఆయన ఉద్యోగస్తులకు సూచించారు. అనంతరం బ్లాస్టింగ్ విధానం గురించి నాటిక బృందం నాటికను ప్రదర్శించడం జరిగింది. అనంతరం విజేతలకు జిఎం నారాయణరావు ప్రాజెక్టు అధికారి ఎంఏ నరసింహారావు చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ బాలాజీ రక్షణ వారోత్సవాల కమిటీ సభ్యులు ఏ ఎల్ సునీల్ వర్మ వి రామకృష్ణ లక్ష్మీ రాజ్ ఏ భాస్కర్ పి లోక్నాథ్ రెడ్డి,టి శ్రీరామ్ కిషన్ రెడ్డి, శ్రావణ్ కుమార్, తిరుపతి, ప్రాజెక్టు ఇంజనీర్ రమణారావు, ఓసీ మేనేజర్ బుడగం రామకృష్ణ,రక్షణ అధికారి గోపి కిషోర్ సంక్షేమ అధికారి సందీప్ కుమార్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## మృతి చెందిన కార్మికుడికి రూ 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

**వేంసూరు హైవేపై ధర్నా చేసిన సిపిఐ**

*వేంసూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త*

పొట్ట చేత్తోటి పట్టుకొని సుదూర ప్రాంతం నుంచి వచ్చి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులు చేస్తున్న కార్మికుడు రెడ్డి భాస్కరరావు విద్యుత్ షాక్ తో ఆదివారం మృతి చెందాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా మద్దూరు గ్రామానికి చెందిన రెడ్డి భాస్కరరావు గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి పనులు చేస్తుండగా విద్యుత్ వైర్లుతగిలి చనిపోవడంతో ఆ కుటుంబాన్ని కుటుంబానికి గుత్తేదారు రూ50 లక్షలు రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు



దండు ఆదినారాయణడిమాండ్ చేశారు. సత్తుపల్లి టు విజయవాడ వెళ్లే హైవే రోడ్డు పై ఏంసూరు సమీపంలో సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రెడ్డి భాస్కరరావుకు కుటుంబానికి రూ 50 లక్షల రూపాయలు చెల్లించాలని రోడ్డుపై బయటయించి నినాదాలు చేపట్టారు. గ్రీన్ ఫీల్డ్ హైవేపేరుతో గుత్తేదారు ఇష్టానుసారంగా ప్రజలకు ఏమి ఇబ్బంది కలక్కుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి న ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కార్మికుడికి ఈ ప్రమాదం జరిగిందని ఈ విషయమై రెవిన్యూ పోలీసులు గుత్తేదారుకు వత్తాసు పలుకుతున్నారు తప్ప ప్రజలకు జరిగే నష్టాన్ని గురించి చర్యలు తీసుకోవట్లేదని దండు ఆదినారాయణ ఆరోపించారు. నిన్న గుత్తేదారు నిర్లక్ష్యం మూలంగా కార్మికుడు చనిపోతే తూతూ మంత్రంగా పోలీసులు కేసు నమోదు చేశారని ఆ కేసును తిరిగి ఓపెన్ చేసి 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని దండుఆదినారాయణ డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీని ఖాతాలలో జమ చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం నేతల డిమాండ్**
**-ప్రజావాణిలో వినతిపత్రం అందచేసిన రైతు సంఘం నాయకులు**



*నేలకొండపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:* రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీని రైతుల ఖాతాలలో వెంటనే జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం నేలకొండపల్లి మండల కమిటి నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మండల అధికారులకు రైతు సంఘం నాయకుల ప్రతినిధుల బృందం వినతిపత్రం అందచేసారు. రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా రూ.2లక్షలు రుణమాఫీ సక్రమంగా అమలు చేయడం లేదని వారు విమర్శించారు. నేటి వరకు 50శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ అందలేదని వారు ఆరోపించారు. ఇటీవల రైతు పండుగ ఉత్సవాలలో భాగంగా మహబూబ్‌నగర్‌లో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 20లక్షల మంది రైతుల ఖాతాలలో రూ.2లక్షలురుణమాఫీని జమ చేసినట్లు చెప్పడ ం హస్యాస్పదంగా ఉందని వారు అన్నారు. నేటి వరకు రైతుల ఖాతాలలోకి రుణమాఫీ జమ కాలేదని వారు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రూ.2లక్షలు రుణమాఫీని తక్షణమే రైతుల ఖాతాలలోకి జమ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రచ్చా నర్సింహారావు, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు మందడపు మురళీకృష్ణ, రావెళ్ళ అజయ్‌కుమార్, ఏటుకూరి రామారావు, యలమద్ది లెనిన్, దండా సూర్యనారాయణ, సిహెచ్.నర్సింహారావు,రామ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



*నేలకొండపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:* నేలకొండపల్లి లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు సోమవారం ధనుర్మాస విశేష ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. సూర్యుడు

ధను:రాశిలో ప్రవేశించి మకర సం క్రమణం లేదా ధనుస్సంక్రమణ (ఈ నెల 16వ తేదీ నుంచి జనవరి 14వ తేదీ వరకు) కొనసాగే ధనుర్మాసం నేటి నుండి ప్రారంభమైంది. దీంతో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు ఉదయం 5గంటల నుండి 7గంటల వరకు శ్రీస్వామి వారి గోదాదేవి అమ్మవారి పూజలు, సేవాకాలం, తిరుప్పావై, పాశుర విన్నపం నిర్వహించారు. భక్తుల చేత గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్ధప్రసాద వినియోగాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణి, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం మాజీ చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, ఉషరాణి దంపతులు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, కల్పన దంపతులు, గ్రామ ప్రముఖులు ఈగా అనీల్‌కుమార్, కైలాసపు వెంకటేశ్వర్లు, మన్నె కృష్ణారావు, రాజపుత్ర సత్యనారాయణసింగ్, పలువురకు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, వివిద వైష్టవ ఆలయాలలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమైనాయి.

## శరవేగంగా ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణం




*కూసుమంచి, డిసెంబర్ 16 (ప్రభాతవార్త) :* తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాపాలనలో పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి చేపట్టిన మోడల్ హౌస్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నట్లు కాంగ్రెస్ మండల నాయకుడు కంచర్ల జీవన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఇంటి నిర్మాణ పనులు తలపెట్టిన తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారని, అనతి కాలంలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. సోమవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు మొదలుపెట్టినట్లు ఆయన తెలిపారు. అనుకున్న సమయం కంటే ముందే ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. మంత్రి పొంగులేటి తనపై నమ్మకంతో అప్పగించిన పనిని రెట్టింపు బాధ్యతగా నాణ్యతా ప్రమాణాలు పాటించి పూర్తి చేసి అందజేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పేదల సొంతింటి కల నిజం చేయడం ప్రజాపాలన బాధ్యత అని అన్నారు. మోడల్ హౌస్ సుందరంగా నిర్మించి పేదల మన్ననలు పొందేందకు తనవంతు కర్తవ్యంగా బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని గుత్తేదారు కంచర్ల జీవన్‌రెడ్డి తెలిపారు.

## శరవేగంగా లబ్ధిదారుల గుర్తింపు సర్వే..



*కూసుమంచి, డిసెంబర్ 16 (ప్రభాతవార్త) :* జీళ్లచెరువు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు దారుల గుర్తింపు సర్వే శరవేగంగా సాగుతున్నదని కాంగ్రెస్ నాయకుడు పెంద్ర అంజ య్య తెలిపారు. సోమ వారం మాట్లాడుతూ గ్రామంలో గత వారం రోజులుగా సర్వే నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఏఈ కోటేశ్వరరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ సర్వే పకడ్బందీగా కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. జీళ్లచెరువు గ్రామంలో మొత్తం 790 మంది ప్రజాపాలన సమయంలో దరఖాస్తు చేసుకున్నారని ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సెక్రటరీ వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్నా రని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామంలో 15శాతం సర్వే పూర్తయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకుడు అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కొండ శ్రీనివవాసరావు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గోపి లక్ష్మయ్య, కత్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టుకాచారంలో సిసిరోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్దాపన



*నేలకొండపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:* కట్టుకాచారం గ్రామం నందు సోమవారం సిసిరోడ్ల నిర్మాణ పనులకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారములు శంఖుస్దాపన చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్టాండ్‌ను పునర్ ప్రారంభించండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:* నేలకొండపల్లి మండల కేంద్రం నందు నిరుపయోగంగా ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌ను పునర్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, స్దానిక కమ్యూనిటి సెంటర్‌ను వంద పడకల హస్పిటల్‌గా మార్చాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నేలకొండపల్లి మండల కమిటి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వారు వినతిపత్రం అందచేసారు. అనంతరం సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ పాలేరు డివిజన్ నాయకుడు పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించకపోతే సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజ ఉద్యమాలు చేపడతామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నేలకొండపల్లి మండల కమిటి కార్యదర్శి చిర్రా బిక్షం, నాయకులు పేరుమల్ల పిచ్చయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం



*నేలకొండపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:* మండ్రాజుపల్లి గ్రామం లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నందు నూతన పాలకవర్గం కమిటి సోమవారం ప్రమాణస్వీకారం చేసారు. ఈ నూతన పాలకవర్గం కమిటి చైర్మన్‌గా బొర్రా కృష్ణారావు, పాలకవర్గం సభ్యులుగా తుమ్మా ఉపేందర్‌రావు, గుండు వెంకన్నలు బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న,కొర్లకుంట నాగేశ్వరరావు, రాష్ట్ర యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కాంగ్రేస్ సేవాదల్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రేస్ నాయకులు బోయిన ఉపేందర్, యడవల్లి నాగరాజు, షేక్.హుస్సేన్‌బీ, నెల్లూరి అప్పారావు, యర్రపు బాబు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేసారు.

# పచ్చనిచెట్లతో ఆరోగ్యం

**- ప్రతిఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలి**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16 :** పచ్చనిచెట్లతోనే ఆరోగ్యమని, మనల్ని కాలుష్యం నుంచి కాపాడుతూ స్వచ్ఛమైన ప్రాణవాయువునిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తున్నాయని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఇచ్చిన ఆదేశాలమేరకు అన్ని మైన్లు, డిపార్టుమెంట్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. హరితవికాసానికి ఎంతపాటుపడితే భవిష్యత్ తరాలకు అంతమేలు జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏఎస్వో వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్‌రాజ్, సర్వే అధికారి సర్వర్‌నబీ, రాయనర్సు తదితరులు పాల్గొన్నారు.



## నిఘా వర్గాల అప్రమత్తతో తప్పిన ముప్పు

**అలజడిని తిప్పికొట్టిన భద్రతా బలగాలు**

**13 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్న బలగాలు**

**వివరాలు వెల్లడించిన సుక్మా ఎస్పీ కిరణ్ చౌహాన్**

**చర్ల : డిసెంబర్ 16 , ప్రభాతవార్త :**



పోలీసుల మోస్టు వాంటెడ్ మావోయిస్టు హిడ్మా ఇలకాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన నేపద్యంలో అలజడి సృష్టించేందుకు మావోయిస్టులు పన్నాగం పన్నారని మావోల కుట్రను భద్రతా బలగాలు అడ్డుకున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ ఛవాన్ తెలిపారు. సుక్మా జిల్లా చింతల్నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముక్రుం నాలా 13 మంది మావోయిస్టు లను సిఆర్పీఎఫ్ జవాన్లు అదుపులోకి తీసుకున్నారని పెద్దఎత్తున పేలుడు పదార్థాలు బూబీట్రుప్ లను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. భద్రతా బలగాల అప్రమత్తతతో ప్రమాధం తప్పిందన్నారు. హోం మంత్రి పర్యటనలో పెద్దఎత్తున బలగాలను మోహరించడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పర్యటన విజయవంతం అయ్యిందని అన్నారు.

## పురాతన వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించిన బృందం

**బూర్గంపహాడ్ డిసెంబర్ 16, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతే పట్టినగర్ గ్రామంలో గోదావరి నది మధ్యలో ఉన్నటువంటి పురాతన వీరభద్రస్వామి ఆలయాన్ని రైన్ వాటర్ టీం, స్టూడియో పంప తంత్ర బృందాలు సందర్శించారు. ఈసందర్భంగా వీరభద్రస్వామి దేవాలయాన్ని ఆలయం యొక్క చరిత్రను, ప్రత్యేకల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆలయానికి పడవ ద్వారా గోదావరి నది మధ్యకు చేరుకున్నారు. ఈసందర్భంగా రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్ మాట్లాడుతూ ఆదివాసి సంస్క ృతి అనువుగా ఉన్న మండలాల్లోని గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలను అభివృద్ధి చేసి గిరిజనుల సంస్క ృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ప్రాచూర్యంలోకి తీసుకొని వచ్చి, ప్రపంచానికి తెలిసే విధంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్ శర్మ, బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకువాలకు రండి

**-రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు భద్రాద్రి దేవస్థానం ఈవో ఆహ్వానం**

**-మంత్రి కొండా సురేఖ, ఎండోమెంట్ ఉన్నతాధికారుల చేతులమీదుగా వాల్‌పోస్టర్ విడుదల**

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకు రండి అంటూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి(ఈవో) ఎల్.రమాదేవి సోమవారం మంత్రి అధికారిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రం అందించారు. ముందుగా భద్రాద్రి దేవస్థాన అర్చకులు వేదాశీర్వచనం అందజేసి శాలువాతో సత్కరించగా, ఈవో శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదం, మెమొంటోను బహూకరించారు. ఈ సందర్భంగా వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లు, ఇన్విటేషన్ కార్డులను మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ రామయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ శ్రీధర్‌ల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి దేవస్థాన అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## కోల్‌ట్రాన్స్‌పోర్టులో కేసీహెచ్‌పీ కీలకపాత్ర



**- మణుగూరు ఏరియా మల్టీడిపార్టుమెంట్ బృందం కన్వీనర్, జీఎం దుర్గాం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్16 :** కోల్‌ట్రాన్స్ పోర్టులో కేసీహెచ్‌పీ కీలకపాత్ర పోషిస్తుందని, మణుగూరుఏరియాలో కోల్ సరఫరా, ట్రాన్స్ పోర్టులో ఎలాంటి ఆటంకం లేకుండా యంత్రాలు పనిచేస్తున్నాయని ఏరియా మల్టీడిపార్టుమెంట్ బృందం కన్వీనర్, జీఎం దుర్గాం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ నందు మన సంస్థ, మనగని, మన బాధ్యత అనే అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యంత్రాల పనితీరును అనుక్షణం పర్యవేక్షిస్తూ ఉండాలని, ముఖ్యంగా కేసీహెచ్‌పీ ఎంతో విలువైనదని అన్నారు. ముందుగానే బ్రేక్‌డౌన్ జరిగే అవకాశాలను పసిగట్టి అందుకు అనుగుణంగా మరమత్తులు చేసేందుకు తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా కోల్‌ట్రాన్స్ పోర్టు వినియోగదారులకు సంతృప్తి కలిగేలా ఉండాలని, నాణ్యమైన కోల్ అందించేందుకు సేల్‌పికింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు లోడింగ్ ప్రక్రియలో పాల్గొనే కార్మికులు, సూపర్వైజర్లు ఎల్లప్పుడూ పూర్తిస్థాయిలో రక్షణ పరికరాలు ధరించాలని, రక్షణ చర్యలు తప్పక తీసుకోవాలని అన్నారు. తొలుత కేసీహెచ్‌పీ వార్షిక బొగ్గురవాణా లక్ష్యం గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, పర్సన్ ఆఫీసర్ ఓంకార్‌బాపు, ఎస్ఈ(ఐఈడీ) శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి వితరణ

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 16, ప్రభాత వార్త :**

నగరంలో 51వ డివిజన్ బురహాన్ పురం1వ అంగన్వాడీ కేంద్రం లో వంశీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి బీరువా బహుకరణ చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నరసింహారావు కవిత దంపతులు. అంగన్వాడీ కేంద్రమునకు బీరువాను బహుకరించడం జరిగింది. విలాసాగర్ కృష్ణ పద్మ దంపతులు వేయింగ్



మిషన్ అందజేశారు. సాయి, సంధ్య దంపతులు, వాటర్ ఫిల్టర్ కానుకగా అందిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రమా వీరభద్రం అంగన్వాడి లో పౌష్టికాహారం తినాలి అని చెప్పారు. ఆరోగ్య లక్ష్మీ పథకం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాధిక, అంగన్ వాడీ టీచర్ కె శ్రీదేవి, సుస్మిత, అయా అరుణ, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ అమలు చేయాలి



**కారేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ అమలు చేయాలని బి కే ఎస్ జోన్ కార్యదర్శి వందల రామారావు డిమాండ్ చేశారుసింగరేణి మండలం భారత్ కిసాన్ సంగ్ సమావేశము మాదారం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు సోమవారం నిర్వహించారు .భారతీయ కిసాన్ సంగ్ సింగరేణి మండల అధ్యక్షులుగా తాళ్లూరు రాంబాబుకార్యదర్శిగా కోయ శేషయ్యఉపాధ్యక్షులుగా తన్నీరు శేఖర్ కోశాధిగా జడల వెంకటేశ్వర్లు ను సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా వందన రామారావు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కమిటీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల లో చెప్పిన విధంగా రైతు అనే ప్రతివారికి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన రైతుబంధు డబ్బులు 15 వేల రూపాయలు తక్షణమే రైతు ఖాతాలలో జమ చేయాలన్నారు. రైతులు పండించిన పంటలపై ఆంక్షలు లేకుండా ఎగుమతులకు అనుమతులు ఇవ్వాలని రైతు రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర రైతులే నిర్ణయించుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యలైనా కల్తీ విత్తనాలు కల్తీ పురుగుమందులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి నాణ్యమైన వాటిని రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు రైతులు మండలంలో పడుతున్నటువంటి విద్యుత్తు రెవిన్యూ సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు ఈ సమస్యలపై త్వరలోనే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాసారపు అప్పయ్య ఎస్కె బంద్ ఎల్లి అజ్మీర నరేష్ పూనే ౨ వెంకటేశ్వర్లు రాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణాలను మాఫీ చేయాలి

## రైతు భరోసాను తక్షణమే అమలు చేయాలి




**కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల పంట రుణాలను ఎటువంటి షరతులు లేకుండా రైతులందరికీ మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ( ఏఐకేఎస్) కామేపల్లి మండల నాయకులు సత కోటి సత్యనారాయణ, సిరిపురపు ప్రభాకర్ రావు, కేశ గాని తిరుపతయ్య, ఏపూరి లతా దేవి డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామేపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. డిమాండ్లతో కూడిన మెమొరాండంను తాసిల్దార్ కార్యాలయానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ గుర్రం జ్యోతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.విజయకు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకం లేనివారికి, చనిపోయిన వారి పేరు మీద ఉన్న రుణాలను సైతం మాఫీ చేయాలని, కుటుంబానికి రెండు లక్షల పైగా ఉన్న రుణాలను రెండు లక్షల వరకు మాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఇచ్చే పెట్టుబడి సహాయం రెండు సీజన్లు కలిపి ఎకరానికి రూ.15 వేలు తక్షణమే రైతులకు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేని ఎడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు బండి శ్రీను, అమిరిబోయిన తిరపయ్య, పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, పుచ్చకాయల కోటయ్య, పుచ్చకాయల వెంకటకృష్ణ, గాదె వెంకట నారాయణ, గంట సాంబ, మూర్తయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటల్లో సస్యరక్షణ చర్యల పై రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన

**కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

కామేపల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు యాసంగి పంటలు సస్యరక్షణ చర్యలు, నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం మొబైల్ యాప్ శిక్షణపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు.పరిచయం, వీడియోలు, సస్యరక్షణ, యాప్ శిక్షణ, చర్చలు, సూచనలు అందించడం జరుగుతుందన్నారు.మండల పరిధిలోని రైతులు పాల్గొని అవగాహన పెంపొందించుకోవాలని,ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ట్రాఫిక్ డీసీపీగా సాయిమనోహర్‌కు పదోన్నతి

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం అదనపు ఎస్పీ ఆపరేషన్స్‌గా తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న మాదాపూర్ ట్రాఫిక్ అదనపు డీసీపీ సాయి మనోహర్‌కు పదోన్నతి లభించింది. నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతిపై మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీగ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## రాజశేఖర్ కిడ్నీ ఆస్పత్రిలో మహిళకు అరుదైన శస్త్ర చికిత్స





**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 16 - ప్రభాతవార్త:**

గర్భాశయంలో ఏర్పడిన కణితితో బాధపడుతున్న 40 ఏళ్ల వయస్సు ఉన్న మహిళకు రాజశేఖర్ కిడ్నీ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స చేశారు. కడుపు నొప్పితో బాధపడుతున్న మహిళకు గైనకాలజిస్టు, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవి నేతృత్వంలో సదరు మహిళకు స్కానింగ్ చేయగా అసలు విషయం బయటపడింది. బహుళ విభజనలతో కూడిన పెద్ద మల్టీలోక్యూలర్ పెల్వో, పొత్తికడుపు సిస్టిక్ గాయం, మొత్తం పెరిటోనియల్ కేవీటీని ఆక్రమించే ఘన భాగం లేదని తేలడంతో వెంటనే సదరు మహిళకు ఆపరేషన్ చేశారు. దీంతో సదరు మహిళ కుటుంబ సభ్యులు వైద్యులు మాధవి, రాజశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్పల అన్నదానం ప్రారంభించిన సీఐ



**కారేపల్లి : డిసెంబర్ 16 ప్రభాత వార్త**

కారేపల్లి గంగమ్మతల్లి ఆలయం ప్రాంగణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ అయ్యప్ప పీఠం వద్ద సోమవారం అన్నదానాన్ని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. అయ్యప్ప స్వామి మండల దీక్షదారులకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్(టోనీ) అన్నదానంను ఏర్పాటు చేశారు. దానిని సీఐ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో ప్రశాంతమైన జీవనం సాధ్యమన్నారు. మనం చేసే పనులు మానవత్వాన్ని పరిమళించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. 41 రోజులు కఠిన నియమాలతో దీక్షలు చేసిన అయ్యప్పలను సీఐ అభినందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్, సురేందర్ మనియార్, పోలగాని శ్రీనివాస్, ఎండీ.హనీఫ్, కడియాల సుధాకర్, ఎండీ.యాకూబ్ అలీ, తాజుద్దీన్, భూక్యా వెంకన్న, గురుస్వాములు పాలిక సారయ్య, తేజావత్ శంకర్, సంగు సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారమైన వార్తలు రాయడం సరికాదు .

## .బ్లాక్ మెయిల్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## ..సింగరేణి తహసిల్దార్ సంపత్ కుమార్

**కారేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త**

నిరాధారమైన వార్తలు రాసి అధికారుల మనోభావాలను దెబ్బతీయాలనుకోవడం సరికాదని సింగరేణి తాసిల్దార్ సంపత్ కుమార్ అన్నారు. రెండు రోజుల నుంచి కొన్ని సోషల్ మీడియా పత్రికల్లో వస్తున్న నిరాధారమైన వార్తలను ఖండిస్తూ తహసిల్దార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మికి సంబంధించి ఎటువంటి పొరపాట్లు జరగలేదన్నారు జరగని వాటిని జరిగినట్లుగా చిత్రీకరించి బ్లాక్ మెయిల్ కి పాల్పడటం సరికాదన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వార్తలు రాసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏ ప్రభుత్వ పథకమైన వివిధ దశలో పరిశీలన జరిగిన తర్వాతనే తమ వద్దకు వస్తాయని, నిబంధనల మేరకు ఉన్న వాటిని ఫార్వర్డ్ చేస్తామని తెలిపారు. తాసిల్దార్ కార్యాలయం పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు



**కామేపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొత్త లింగాల అద్భుత బాలయేసు దేవాలయం 14వ,వార్షికోత్సవ వేడుకలను సోమవారం సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.వేడుకలకు క్రైస్తవ సోదరులు భారీగా



హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా విచారణ గురువులు వేడుకల విశిష్టతను వివరించారు.క్రీస్తు సందేశాన్ని ఇచ్చి చైతన్య పరిచారు.క్రైస్తవ సోదరులు ప్రేమ, శాంతి, సమాధానం కలిగి జీవించాలని, క్షమాగుణం కలిగి ఉండాలని కొత్తలింగాల విచారణ గురువులు రెవ.ఫా.మారియో,ఫాదర్‌లు మేడికొండ ఫ్రాన్సిస్,దుంపల బాలస్వామి కోరారు.అనంతరం అన్నదానం నిర్వహించారు.కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన దేవాలయం వార్షికోత్సవ వేడుకలో సంఘ పెద్దలు పగిడిపల్లి ప్రభాకర్,గాజుల ముత్తమ్మ,హెచ్చు రాంబాబు,తిప్పారపు జమలమ్మ,పగిడిపల్లి కాటయ్య తదితరులు పాల్గొన్నారు.